

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 05 నవంబర్ 2025

పేజిలు 15





# అవినీతి మరక వీఆర్వోకేనా?


## రీ సర్వే డీటీపై చర్యలేవి..

**లంచం, నకిలీ, మకిలీ సంతకాల విచారణ పక్కదారి**

**ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో అందరూ తహసిల్దార్లే**

**నకిలీ, మకిలీ సంతకాలతో ప్రజలను మాయ చేస్తున్నారు**

**రెవెన్యూ అధికారులే తహసిల్దార్ అవతారమెత్తి రూ.5వేల నుంచి రూ.10వేలు అడ్డంగా దోచేస్తున్నారు**


CERTIFICATE

This is certify that Sri/Smt B. Vammuruswamy S/o Late Nagamma in the native of Amidyala village. Drilled a bore well long back in Sy.No. 580 Extent 4-50 acers, Amidyala village, of Uravakonda Mandal. He/She is the sole owner of the land.

Further enquired in the above the pattadar Sri/Smt B. Vammuruswamy S/o Late Nagamma Resident of Amidyala (Village)- Uravakonda (Mandal) The neighbor formers has stated that there is no Objection for being a Drilled bore well.

As per A.P.W.A.L.A Act, 2002. The Gazette notification published by the Government of Andhra Pradesh G.O.Ms.NO.7, PR&RD (RD.II) Dept., Date .10.02.2023. The list of over exploited villages proposed for ban from the date of issue of Gazette notification. Therefore no over exploited villages in this mandal.

Line Man — Village Revenue Officer, Amidyala Village, Uravakonda Mandal — MRI

//Counter Sign//

Tahsildar, Uravakonda

హోదా మరచి తహసిల్దార్ సంతకం చేసిన రీసర్వే ఉప తహసిల్దార్

**ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో అందరూ తహసిల్దార్లే, లంచాలకు అలవాటు పడ్డ కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తహసిల్దార్ల అవతారం ఎత్తారు. ఇక్కడ ఓనర్ షిప్ సర్టిఫికెట్, నివేశ స్థల స్థాపన ధ్రువీకరణ పత్రం, లేట్ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై సంతకాలు చేయాలంటే, ఒక్కొక్క దానికి, ఒక్కొక్క ధర నిర్ణయించి అక్రమ దందాకు తెర తీశారు. కార్యాలయంలో తహసిల్దార్ పేరుతో చలామణి అవుతున్న కొందరు బినామీలు నకలీ, మకిలీ సంతకాలతో అమాయక ప్రజల నుంచి లంచం తీసుకుంటూ వారిని అడ్డంగా మోసం చేస్తున్నారు.**

మిగతా 2లో

ఉరవకొండ, మేజర్ న్యూస్ : సంతకాల మాయాజాలం ప్రస్తుతం విధుల్లో ఉన్న తహసిల్దార్‌కు తెలిసి జరుగుతున్నాయా తెలియక జరుగుతున్నాయా అంటే అంతా ఆయన కనుసన్నల్లో జరుగుతున్నాయన డానికి బలమైన ఆధారాలు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయి. ఇటీవలే రెండు, మూడు నెలల క్రితం కొన్ని నివేష స్థల స్థాపన ధ్రువీకరణ పత్రంపై రూ.5వేలు నుంచి, రూ.10వేలు వరకు లంచం తీసుకుని తహసిల్దార్ పేరుతో



రోడ్డుకి రెండు వైపులా

# విరూపాక్ష స్వామి ఆశీర్వాదము !!

**శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి ఆలయము ఒకవైపు దేవాలయం, మరోవైపు ధ్వజస్తంభం!!**

**పోలీస్ స్టేషన్లోనూ ప్రతిరోజూ పూజలు, భక్తుల విశ్వాసానికి చిరునామా!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర హృదయ భాగంలో ఉన్న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా విరూపాక్ష స్వామి శివాలయం ఆధ్యాత్మిక చరిత్రకు నిదర్శనం. స్థానికంగా ప్రచారంలో ఉన్న నానుడి ప్రకారం ఈ ఆలయాన్ని శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం కాలక్రమంలో రోడ్డు విస్తరణల వలన ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. అభివృద్ధి బాటలో భాగంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు విరూపాక్ష స్వామి దేవాలయం మధ్యగా రహదారి ఏర్పడింది. రోడ్డు విస్తరణ కారణంగా ధ్వజస్తంభం ఒకవైపు,

మిగతా 2లో

**శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయంలోని ఓ విభాగానికి సంబంధించి అద్దె భవనానికి ముందస్తు చెల్లింపులు జరిగినట్టు సమాచారం. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కొద్దిరోజుల క్రితం సంబంధిత శాఖ అధికారులు ఓ భవనంలోని మొదటి అంతస్తులో ఓ భాగాన్ని అద్దెకు తీసుకున్నారు.**

# అద్దె భవనానికి ముందస్తు చెల్లింపులు..!



ఐసిడిఎస్ కార్యాలయ అద్దె భవనం

## ఐసిడిఎస్ అధికారుల వ్యవహార శైలిపై విస్మయం..


పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రభుత్వం నుంచి ఐసిడిఎస్ కార్యాలయానికి సరఫరా అయ్యే (బాలామృతం) లాంటి సామాగ్రిని ఇక్కడ నిల్వ ఉంచుకోవడానికి అధికారులు ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నట్టు తెలిసింది.

మిగతా 3లో

# స్కూల్ బస్సు ఫిట్టేనా..

**ఫీజులు జాస్తి.. ప్రమాణాలు నాస్తి..**

**బ్రేక్.. టైర్.. ఫైర్.. ఎమర్జెన్సీ డోర్..**




**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పలు విద్యాసంస్థల యాజమాన్యాలు..**

**తక్కువ జీతం ఇస్తూ.. వయసు మీరిన డ్రైవర్లతో నిర్వహణ..**

**కలవర పడుతున్న తల్లిదండ్రులు.. ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు**

**ఆర్టిఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించేరా..?**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్

**స్కూల్ బస్సు ఫిట్టేనా..? ఇప్పుడు సర్వత్ర వినిపిస్తున్న ప్రశ్న ఇదే. తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్న బస్సు ప్రమాదాల నేపథ్యంలో బ్రేక్.. టైర్.. ఫైర్.. ఎమర్జెన్సీ డోర్.. వంటి ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి.. సామర్థ్యానికి మించి విద్యార్థులతో ప్రయాణిస్తున్న కొన్ని విద్యాసంస్థల బస్సుల నిర్వహణ పట్ల ఓవైపు తల్లిదండ్రులు కలవరపడుతుంటే..**

మిగతా 4లో

## రోడ్డుకి రెండు వైపులా విరూపాక్ష స్వామి ఆశీర్వాదము !!

▸ మొదటి పేజీ తరువాయి



పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో, ప్రధాన గర్భగృహం మరోవైపు, దేవాలయ ప్రాంగణంలో మిగిలిపోయాయి. ఈ విభజన ఉన్నప్పటికీ భక్తుల భక్తి ఒక్కరూపంగా కొనసాగుతోంది. ప్రతీ ఉదయం దేవాలయ పూజారి స్వామివారి నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం, రోడ్డు దాటుకుని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ దృశ్యం అనేక సంవత్సరాలుగా అనంతపురం ప్రజలకు భక్తి చిహ్నంగా మారింది. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ధ్వజస్తంభం ఉన్నా, ఆ పవిత్రతను పోలీసులు కూడా గౌరవంగా కొనసాగిస్తున్నారు. పూజ సమయాల్లో సిబ్బంది సహకరించి భక్తులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నారు. "రోడ్డు విస్తరణ అవసరమే అయినా, దేవాలయ పవిత్రత కాపాడబడింది. రోడ్డుకి ఇరువైపులా ఉన్నా, స్వామి ఆశీస్సులు అందరికీ లభిస్తూనే ఉన్నాయి. ఇది భక్తి, అభివృద్ధి, కలిసిన దైవాత్మక చిహ్నం." విరూపాక్ష స్వామి ఆలయం ,భక్తి, చరిత్ర, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్న అనంతపురం యొక్క ఆధ్యాత్మిక రత్నం.

## విద్యార్థులకు సృజనాత్మకత అవసరం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : విద్యార్థులకు సైన్స్ తో కూడిన సృజనాత్మకత ఎంతో అవసరమని దీని ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరవచ్చని జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు అరుణ పేర్కొన్నారు.జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కె.ఎస్.ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ ఆలోచనలతో కూడిన విద్యాభ్యాసం ఎంతో అవసరమని, అలాంటి వారు మాత్రమే జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించగలుగు తున్నారని అన్నారు. విద్యార్థులు ఇప్పటినుండే సృజనాత్మకతతో కూడిన సైన్స్ పట్ల ఆసక్తి కనబరచాలని ఆమె తెలియజేశారు. ఈరోజు జరిగిన మండల స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమంలో అనంతపురం నగరం, రూరల్ ప్రాంతం నుండి 52 జట్లుగా156 మంది విద్యార్థులు పాల్గొన్నారని నగర అధ్యక్ష కార్యదర్శులు కెవిఎన్ఎస్ ప్రసాద్ రెడ్డి,సాకె తిరుమల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణప్ప,కోశాధికారి రామిరెడ్డి, నాయకులు రామకృష్ణ, లక్ష్మీనారాయణ, ప్రసాద్,ముత్యాలు మారన్న,సమత నాయకురాలు నాగరత్న పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరి మంగళ వారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సీడీ ఫైల్స్, రికార్డ్స్, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందికి విధులు, క్రమశిక్షణ పై వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ గంగాధర్ రెడ్డి , ఎస్సై ధరణి బాబు, కాటయ్య,పోలీసు సిబ్బంది. పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బెలుగుప్ప విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు (అండర్ – 14 కబడ్డీ) హరి సాత్విక్ 8వ తరగతి విద్యార్థి, (అండర్ 17 కబడ్డీ) మనీశ్వర సాయి పదవ తరగతి విద్యార్థులు ఈ నెల 1వ తేదీ ఆవుల దట్ల పాఠశాలలో జరిగిన కళ్యాణదుర్గం డివిజన్ కబడ్డీ పోటీలలో గెలుపొంది. అనంతపురం జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ గోపాల్ రెడ్డి తెలియజేశారు వీరు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, కమిటీ చైర్మన్ రుద్రయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## అవినీతి మరక వీఆర్వోకేనా ?

▸ మొదటి పేజీ తరువాయి

నకిలీ సంతకాలు చేసినట్లు పక్కా ఆధారాలు బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే మంగళవారం ఏకంగా విలేకరుల సమక్షంలోనే ఆమిద్యాల గ్రామానికి చెందిన ఒక బాధితుడు తనకు సంబంధించి ఓనర్ షిప్ సర్టిఫికెట్ ను ధ్రువీకరిస్తూ ఇన్చార్జి తహసిల్దార్ ( డీ టీ ) విధుల్లో ఉండగా ఆయన హోదానే ధిక్కరిస్తూ లంచాలకు అలవాటు పడి దస్త్రాలపై ఇలాంటి నకిలీ, మకిలీ సంతకాలు చేసి ప్రజలను మోసం చేస్తే ఎలాగని రీ సర్వే ఉపతహసిల్దార్ ను నిలదీసి ఆయనతో వాదనకు దిగారు. దీంతో రీసర్వే ఉపతహసిల్దార్ బాధితున్నే బుకాయిస్తూ దస్త్రం పై సంతకం చేసింది తానేనని, తహసిల్దార్ ఆదేశాలతోనే సంతకం చేశానని, జర్నలిస్టు నుంచి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన అవినీతి వీఆర్వో తో నాకు ఎలాంటి సంబంధం లేదని తప్పించుకునే ప్రయత్నం చేశారు. పైగా తహసిల్దారు విచారించి ఎలాంటి చర్యలు తీసుకున్నా అందుకు తాను




సిద్ధంగా ఉన్నానని భీష్మించారు. దీంతో బాధితుడు విలేకరుల సమక్షంలోనే మాట్లాడుతూ అవినీతికి సంబంధించి విచారణ తూతూ మంత్రంగా జరిగిందని, లంచం, నకిలీ, మకిలీ సంతకాల అవినీతి తంతు లో సస్పెండ్ అయిన వీఆర్వో తో పాటు రీ సర్వే ఉపతహసిల్దార్ కూడా అవినీతి పరుడేనని, అందుకు బలమైన ఆధారాలున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా రీ సర్వే ఉప తహసిల్దార్ పై అవినీతి మరక అంటకుండా తహసిల్దార్ విచారణ పక్కదారి పట్టించి, ఆయనను తప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే ఉప తహసిల్దార్ లంచం, నకిలీ, మకిలీ సంతకాల అవినీతి తంతుపై జిల్లా స్థాయి అధికారులు తో సమగ్ర విచారణ చేయించి, ఆయన అవినీతి అక్రమాలను నిగ్గుతేల్చి తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు తెలిపారు.

## వైయస్సార్ పార్టీ చేపడుతున్న కోటి సంతకాలు కార్యక్రమం బూటకం

**అభివృద్ధి ప్రభుత్వం అంటే కూటమి ప్రభుత్వమే - మండల టిడిపి నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండలంలోని స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం నందు మండల టిడిపి నాయకులు టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ ప్రసాద్, నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, సర్పంచ్ రామ్మోహన్ విరుపా పల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిలోను, సంక్షేమ పథకంలోను 18నెలల్లో ప్రజలకు చెప్పిన విధంగా పథకాలను ప్రజలకు అందించి ప్రభుత్వం పై ప్రజలకు ఎలాంటి వ్యతిరేకత లేకుండా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పరిపాలనల అందిస్తున్నారని, సూపర్ సిక్స్ అయితేనేమి, పోలవరం అయితేనేమి, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పట్టిస్తుంటే, రాష్ట్రంలో మారుమూల గ్రామ ప్రాంతాలలో సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేసి మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకోయిందని, ఇప్పుడు 2047 సంవత్సరం విజనరితో మన రాష్ట్రం అభివృద్ధి బాటపడుతుందని, ఇవన్నీ సీఎం మేధాశక్తితోనే అని తెలిపారు. ఇన్ని అభివృద్ధి పనులు చేస్తుంటే పనీ పాట లేని వైఎస్ఆర్పి పార్టీ, ప్రజలలో




ఉనికిని కోల్పోతున్నామని బాధతో, ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్నదని, ఈ కార్యక్రమం బూటకం అన్నారు. మెడికల్ కాలేజ్ విధానంలో పిపిపి విధానం వల్ల విద్యార్థులకు ఎలాంటి నష్టము జరగదని సీఎం, రాజకీయ విశ్లేషకులు చెప్తుంటే, వైఎస్ఆర్పి పార్టీ మాత్రం మెడికల్ కాలేజీలపై ప్రభుత్వం చేస్తున్నది తప్పని, కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తుందని, ఇది ఎవరు విశ్వసించరన్నారు. అలాగే ఆర్థికమంత్రి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాడని అలాగే బుదిగుమ్మ బ్రిడ్జి విషయంలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి బ్రిడ్జి నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డిక నిద్రపట్టడం లేదని, ఇంత అభివృద్ధి జరుగుతున్న తరుణంలో 2029 సంవత్సరంలో ఎన్నికల్లో ప్రజలను ఎలాగ ఓట్లు అడగాలో అర్థం కాలేక ఏవేవో కార్యక్రమం నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ విజేత లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మోడల్ స్కూల్



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్లు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ నందు మంగళవారం నిర్వహించారు. ఈ కాంపిటేషన్ నందు లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చెందిన విద్యార్థులు మరియు మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు గెలుపొంది బహుమతులు అందుకున్నారు. లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న బి తనుషా అలాగే తొమ్మిదో తరగతి చదువుతున్న జి స్నేహ ఎనిమిదో తరగతి చదువుతున్న జే రక్షిత విన్నర్లుగా నిలిచారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న డి అఖిల తొమ్మిదో తరగతి చదువుతున్న ఎల్ ఇందు ప్రియ ఎనిమిదో తరగతి చదువుతున్న బి కావ్య గెలుపొందారు. గెలుపొందన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస ప్రసాద్, ఉపాధ్యాయ బృందం మరియు సి ఆర్ ఎం టి దత్త రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి పొంచి ఉన్న విద్యుత్ స్తంభం



**కంబదూరు, మేజర్ న్యూస్** : కంబదూరు మండలంలోని తిమ్మాపురం రెవెన్యూ గ్రామంలో ఓబుగానపల్లి గ్రామంలోని 215-6 సర్వే నంబర్ లో గల 3 ఫేస్ విద్యుత్ స్తంభం కూలడానికి అతి దగ్గరలో ఉంది. ఈ విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలుతుందో ఏమో కానీ, ప్రమాదవశాత్తు కూలితే పెద్ద ప్రమాదం వాటిల్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే ఆ 3 ఫేస్ కింద 24 గంటలు విద్యుత్ ను సరఫరా చేసే లైన్ ను తీసుకెళ్లారు. కావున సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని వాలిన విద్యుత్ స్తంభాలను సరి చేయాలి, అలాగే ఆ విద్యుత్ వైర్లకు 3 అడుగులు ఎత్తు పెంచి, ఆ తీగలకు తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని అటు వైపు ఉన్న రైతులు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు సంబంధిత అధికారులే బాధ్యులుగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆ పొలంనకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



**కంబదూరు, మేజర్ న్యూస్** : కంబదూరు మండలంలోని కర్తనపర్తి గ్రామం నందు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అనంతపూర్ జిల్లా పశు గణాభ్రి గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ జి వెంకటేష్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మనాభం, ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగలింగేశ్వర రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ మరియు కంబదూరు మండలం ఏడి రామన్, కణేకల్ ఏడి శైలజ పశువైద్యాధికారి డాక్టర్ బి నాగబాబు మరియు పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొని వారి పశువులకు గర్భకోష చికిత్సలు చేయించుకొవలన్నారు. లింగ నిర్ధారణ వీర్యం కేవలం పై దూడలు పుట్టే వీర్యం ( సెక్స్ సార్టెడ్ సెమెన్) ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. మంగళవారం జరిగిన ఉచిత గర్భకోష చికిత్స సుమారు పశువులకు 89 గర్భకోశ చికిత్సలు అందించారు. రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న పశు వైద్య సిబ్బందికి గర్భ కోశ చికిత్స మరియు మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర యాదవ్ అమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా శెట్టూరు మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుబేర యాదవ్ తల్లి ప్రమాదంలో వెన్నెముకకు దెబ్బ తగిలిన విషయం తెలుసుకుని అనంతపురంలోని త్రిపుర ఆసుపత్రిలో ఆమెను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. వెన్నెముకకు ఆపరేషన్ చేయాల్సి ఉందని డాక్టర్ చెప్పగా వెంటనే చేసి ఆమె కోలుకునేలా చూడాలని తెలియజేశారు.

# అద్దె భవనానికి ముందస్తు చెల్లింపులు..!

▸▸ మొదటి పేజీ తరువాయి

భవనాన్ని అద్దెకు తీసుకున్న అధికారులు అక్కడ ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభించక ముందే భవనం కు సంబంధించి ముందస్తుగా అద్దెను డ్రా చేసినట్టు తెలిసింది. ఐసిడిఎస్ జిల్లా కార్యాలయానికి కూత వేటు దూరంలో, సిడిపిఓ కార్యాలయానికి అతి సమీపంలో ఈ భవనాన్ని అద్దెకు తీసుకున్న సంబంధిత అధికారులు అక్కడ ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభించక ముందే దాదాపు లక్ష రూపాయలను ముందస్తుగా డ్రా చేసినట్టు తెలియవచ్చింది. పుట్టపర్తి ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులు ఈ భవనాన్ని అద్దెకు తీసుకొని నెలకు దాదాపు 15 వేల రూపాయల ప్రకారం ఆరు నెలల ముందస్తు అద్దెను డ్రా చేసుకోవడంపై సంబంధిత శాఖలో విస్మయం కలుగుతోంది. ప్రభుత్వపరంగా ఏ శాఖ ద్వారా అయినా భవనాన్ని అద్దెకు తీసుకుంటే కొన్ని నెలల తర్వాత అద్దెలు చెల్లించడం జరుగుతూ ఉంటుంది. అయితే జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఇందుకు భిన్నంగా ముందస్తు చెల్లింపులు చేయడం పట్ల అధికారులు ఏ స్థాయిలో వ్యవహారం సాగిస్తున్నారో కళ్ళకు కట్టినట్లు కనబడుతోంది.

అద్దెకు తీసుకున్న భవనాన్ని వినియోగంలోకి తేకుండానే ఆరు నెలలు ముందుగా అద్దెను డ్రా చేయడంపై జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ "ప్రమీల" ను"సూర్య"ప్రతినిధి వివరణ కోరగా అద్దె భవనానికి సంబంధించి ముందస్తుగా బిల్లులు డ్రా చేసిన విషయం తనకు తెలియదని, ఆ విషయం తన దృష్టికి రాలేదన్నారు. తన శాఖలో ముందస్తు చెల్లింపులు జరుగుతున్న విషయం తనకు తెలియదని సంబంధిత అధికారి చెప్పడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది.

## అంతర్గంగా, ఇప్పేరు పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

### ఎంఈఓ-2 సాయి కృష్ణ



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలంలోని అంతర్గంగా, ఇప్పేరు, ఎంపీయుపిఎస్ పాఠశాలను ఏంఈఓ 2 సాయి కృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల పెంపు కోసం నూతన చర్యలు విద్యాశాఖ చేపట్టినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నట్లు తెలిపారు. టీచర్లు సమయానికి హాజరవుతున్నారా, లేదా విద్యార్థుల హాజరు సరిగ్గా నమోదు అవుతోందా బోధన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జరుగుతోందా? నోట్బుక్స్ రాయించడం, పరిశీలించడం జరుగుతోందా అని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకమును , విద్యార్థులుకు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా తదితర విషయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు సాయి కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఆషాడే అవగాహన కార్యక్రమం



**ఆత్మకూరు మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండల పరిధిలోని ఆరోగ్య కేంద్రం ఆత్మకూరులో మంగళవారం రోజున డాక్టర్ సబిహా సుల్తానా గారి ఆధ్వర్యంలో ఆషాడే మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఇందులో డాక్టర్ సబిహాసుల్తానా. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శమిమ్ తార. ఎం.ఎల్ హె పి లు, ఎన్ ఎం లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు మీటింగ్ లో పాల్గొన్నారు జరిగింది. డాక్టర్ సబిహ సుల్తానా గారు మాట్లాడుతూ ఆశ కార్యకర్తల కు నూమోనియా గురించి మరియు గర్భవతులు కాన్పు అయ్యేవరకు ఏయే జాగ్రత్త లు తీసుకోవాలి అని, గర్భవతు లకు మరియు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఎప్పుడెప్పుడు వేయించాలి,అసంక్రమిత వ్యాధుల సర్వే గురించి,స్కూల్ లలో విద్యార్తుల స్క్రీనింగ్ గురించి,ఫ్లోరోసిస్ వ్యాది గురించి,ఈ ఆశ యాప్ గురించి, మలేరియా, డెంగీ వ్యాధుల గురించి ఆశ కార్యకర్తలకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శమిమ్ తార. ఎం ఎల్ ఏ హె పి లు, ఎన్ ఎం లు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ సస్పెండ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తించారన్న ఆరోపణల నేపథ్యంలో వజ్రకరూరు ఎంఈఓ 1, ఎంఈఓ 2 నివేదిక ఆధారంగా వెంకటం పల్లి జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఎవరైనా నిబంధనలు అధిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆనాధికార లేఔట్లపై చర్యలేవి ?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం లోని రాచానుపల్లి,అక్కంపల్లి, కురుగుంట, నారాయణపురము, సొములదొడ్డి తదితర గ్రామాల పరిధిలో నిబంధనలను ఉల్లఘించి అహుడా, పంచాయతీ అనుమతులు తీసుకోకుండా అనాధికారిక లే ఔట్లు..ఇష్టారాజ్యాంగా వెలుస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలసి బరితెగించి..ఎలాంటి అనుమతులు రాకుండా వ్యవసాయ భూములనే చదును చేసి..ప్లాట్లుగా విభజించి..విక్రయాలు జరుపుతున్నారు. అధికారుల నోటీసులను అందచేసినా, నిబంధనల ప్రకారం లేఔట్లు వేయాలని చెబితే మా పార్టీ అధికారంలో ఉంది..మమ్మేల్నే ప్రశ్నిస్తారా అని అధికారులపైనే దురుసుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనాధికార లే ఔట్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి..కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

### బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి చరణ్



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పం చ్ రాజేష్ అన్నారు. గుమ్మగట్ట మండల పరి ధిలోని గోన బావి గ్రామంలో నూతన పంచాయితీ కార్యదర్శి చరణ్, పారిశుధ్య కార్మికులు కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. మురుగు నీరు ఉన్న ప్రాంతాల్లో కార్మికులతో క్లోరేషన్ శానిటేషన్ పనులు బ్లీచింగ్ పౌడర్ను చల్లిం చారు. వ్యాధులు ప్రబలకుండా అందరూ జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ రామేశ్వర ఆలయంలో పౌర్ణమి కార్తీకమాస పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం ఉదయం శ్రీ రామేశ్వర ఆలయంలో 5:30 గంటలకు కలశపూజ, గణపతి అభిషేకము, శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, అలాగే ఉదయం శ్రీ గౌరీ దేవి అమ్మవారి ఉత్సవిగ్రహానికి ఆలయం ప్రాణాంగములో కళ్యాణ కట్టపై ఏర్పాటు కార్యక్రమం ఉండనని, సాయంకాలం 6 గం" కార్తీక దీపోత్సవం, 6:30 గం" కార్తీక జ్వాలా తోరణం ఏర్పాటు చేయడం జరిగిందని, శ్రీ గౌరీ దేవి పూజలు బుధవారం నుండి తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తారు. అమ్మవారికి రోజు ఒక అలంకరణతో విశేష పూజలు, ప్రతిరోజు మహిళలతో పారాయణం, దీపా హారతులు ఇచ్చుట నిర్వహించబడును. 13వ తేదీ గురువారం శ్రీ అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటల దీపాలంకరణతో, మహిళల కోలాటం, చిన్నపిల్లల కోలాటలతో, కళాశాలతో భజన కార్యక్రమంతో అమ్మవారు ఉత్సవ విగ్రహం పురవీధుల గుండా వెళ్లి గ్రామ సమీపంలో మంగోటి చెరువులో అమ్మవారికి విశేష పూజలు అనంతరం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించబడునని గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన మైనార్టీలకు అండదండ

### అజహరుద్దీన్ మంత్రి పదవి దక్కడంపై హర్షం వ్యక్తం చేసిన డిసిసి అధ్యక్షులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేది ఒక జాతీయ కాంగ్రెస్ పార్టీయేనని బడుగు బలహీన మైనార్టీలకు అండదండలు కల్పించేది కాంగ్రెస్ పార్టీనే అని సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ క్రికెటర్ అజహరుద్దీన్ కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి మైనార్టీలకు అండగా నిలచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అలాగే అన్ని రాష్ట్రాలలో ఎస్సి ఎస్టి బీసీ మైనార్టీలు సమైక్యంగా నిలిచి రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చాలని కోరారు. ప్రస్తుత కాలంలో రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి అధికారం తక్కువగా ఉన్నప్పటికీ బడుగు బలహీన మైనార్టీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిడమే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. ఏదేమైనాప్పటికీ మైనార్టీలకు అన్నీ విధాల మేలు చేసేది కాంగ్రెస్ పార్టీయే అని అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చి నిరూపణ జరిగిందని ఇనాయతుల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్ల కొత్త మోసం

### ఏఎస్ఐ అంటూ కుందుర్పి వాసిని బురడి కొట్టించిన సైబర్ కేటుగాళ్లు ఏకంగా పోలీస్ శాఖ పేరునే ఘరనామోసగాడు




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పెట్రోల్ బంక్, ఫర్టిలైజర్ షాప్ ల టార్గెట్ గా నియోజకవర్గం వ్యాప్తంగా ఫోన్ పే ల ద్వారా లక్షలు కోళ్లగొాదుతున్న సైబర్ కేటుగాళ్ళు పోలీస్ శాఖ పేరుతో సైబర్ నేరగాళ్ళు కొత్త అవతారంలో, ఈసారి ఏకంగా పోలీసుశాఖ పేరుతో కొత్త తరహా మోసానికి పునుకున్నారు. అందులో భాగంగా కుందుర్పి మండలంలో ఓవ్యక్తికి 8186844394, 8978482391 నెంబర్ ల నుండి కాల్ చేసి నేను కొత్తగా కుందుర్పికి వచ్చిన ఏఎస్ఐని మావాళ్లు హాస్పిటల్ లో ఉన్నారు. రూ.70వేలు ఫోన్ వేయాలని మీరు పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చి నగదు (డబ్బులు) తీసుకోవాలని నమ్మించాడు. మానవతా దృక్పథంతో హాస్పిటల్లో ఆపదలో ఉన్నారని గుర్తించిన ఆ వ్యక్తి తనకు తెలిసిన వాళ్లతో 70000 ఫోన్ పే చేయించారు. ఆ తర్వాత అతను పోలీస్ స్టేషన్ వెళ్లి చూడగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఫోన్ పే చేసిన నెంబర్ కు కాల్ చేయగా బర్ పనిచేయలేదని బాధితుడు వాపోయాడు. కుందుర్పి, కళ్యాణదుర్గం ఇతర ప్రాంతాల్లో పెట్రోల్ బంక్ లు, ఫర్టిలైజర్ షాప్ లు టార్గెట్ చేసి కొట్టగొట్టారు. దీంతో ఎవరికీ చెప్పుకోలేక లోలోపల మధనపడుతున్నారు. వ్యాపారులు, షాప్ ల యజమానులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమకు జరిగినట్టు మరొకరికి జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. పోలీస్ శాఖ వారు స్పందించాలని బాధితుడు కోరారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన తమ్మిశెట్టి రామాంజనేయులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం నందు శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా కసాపురం బలిజ సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రామాంజనేయులు లక్ష రూపాయలు కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కసాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ముత్యాలప్ప 10 రోజుల క్రితం టేకు లోడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతు న్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ రూ. 5వేలు ఆర్థిక సాయంను మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. గాయపడిన ముత్యాలప్ప త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులతోపాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** జిఎస్టి 2.0 పై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బసాపురం ప్రజలకు అవగాహన కల్పించారు. కుందుర్పి ఋషి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 5రోజుల పాటు బసాపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసింది. అందులో భాగంగా నాలుగవ రోజు మంగళవారం నాడు గ్రామ ప్రజలకు 2.0 జిఎస్టి పై అవగాహన కల్పించారు. విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ఇంటింటి సర్వే చేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ మణికంఠ, అధ్యాపకులు నరేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విద్యా శాఖాధికారి ప్రసాద్ బాబు కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై పరీక్షలకు సన్నద్ధత పై ముఖ్య సూచనలు చేశారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి పాటుపడాలని తెలిపారు. వినయంతో కూడిన విద్య మన భవిష్యత్తు ను తీర్చిదిద్దుతుంది అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు కి ప్రశంస పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ గొప్పగా ఉంది అని, గత పదవ తరగతి ఉత్తీర్ణత, అత్యధిక అడ్మిషన్ లు పట్ల సంతృప్తిని వ్యక్తపరుస్తూ ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులుని డీఈవో ప్రసాద్ బాబు ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఎంఓ మంజునాథ్, ఏఎస్ఓ శ్రీనివాసులు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు త్రివిక్రమ్ రావు, గోవింద్ రాజులు, చిత్తయ్య, ఎన్వీఆర్ ప్రసాద్, రాఘవేంద్ర, సత్య ప్రసాద్, కిషోర్, వడ్లమూడి శీన తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ కొరియా సదస్సుకు అనంతపురం మేయర్

### ఈనెల 5వ తేదీన సదస్సు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీన సౌత్ కొరియాలో జరగనున్నా సదస్సుకు అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం కు ఆహ్వానం అందింది. అండోంగ్- సి లో జరగనున్న సదస్సులో పాల్గొనడానికి అనంతపురం మేయర్ మంగళవారము కొరియాకు వెళ్లారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా నగరాలు కూడా ఏ విధంగా అభివృద్ధి చెందాలో సదస్సులో వివిధ దేశాలకు చెందిన వారు తమ అనుభవాలను వివరిస్తారు. అనంతపురం మేయర్ కూడా ఒక సెషన్‌లో ప్యానల్ కు అధ్యక్షత వహించడానికి అవకాశం వచ్చింది. వరల్డ్ హ్యూమనిస్టిక్ సిటీస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఈ సదస్సులో ఆయా ప్రాంతాలకు చెందినటువంటి నిపుణులు అభివృద్ధి, సమాజంలో మానవతా విలువలు పెంపు, సామాజిక సవాళ్లను అధిగమించే అంశాలు గురించి వివిధ సెషన్ లో వివరిస్తారు.

## కనకదాస్ సర్కిల్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎంపీలు, ఎమ్మెల్యే

### నారా లోకేష్ రాకతో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కనకదాస్ సర్కిల్లో నూతన విగ్రహ ఏర్పాటును, అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 8వ తేదీన కళ్యాణదుర్గం పట్టణానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాకతో అధికారులు, అప్రమత్తమై అన్ని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నూతన కనకదాస్ విగ్రహ ఆవిష్కరణకు నారా లోకేష్ కళ్యాణదుర్గం పట్టణానికి రాకతో, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ అక్టోబర్ 7 నుంచి నెలరోజుల పాటు వాల్మీకి మహర్షి జయంతి జరుపుకోవడం, అనంతరం ఈ నెల 8వ తేదీన కనకదాసు జయంతి ప్రారంభం కావడం అందులో పాల్గొనడం నా అదృష్టం అని అన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రెండు రోజులపాటు కళ్యాణదుర్గం బస్సు చేయడం, నియోజకవర్గ సమస్యలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా చేయూతనివ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. మంత్రి రాకతో దాదాపుగా 40 వేల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమీక్షలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, నారా లోకేష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపునిచ్చారు.

# స్కూల్ బస్సు ఫిట్టేనా..

▸▸ మొదటి పేజీ తరువాయి



గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న స్కూల్ బస్సుల ప్రమాదాలను గుర్తు చేస్తూ విద్యార్థి సంఘాల నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలు తక్కువ జీతానికి వస్తారు కదా అని వయస్సు మీరిన డ్రైవర్లతో నడపడం ఆయా విద్యాసంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఏదేమైనప్పటికీ తల్లిదండ్రుల భయాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఆర్టీఏ అధికారులు విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ డ్రైవ్ తాడిపత్రికి మాత్రమే పరిమితం కాకుండా మరి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించేరా..?

### ఆర్టీఏ అధికారులు తక్షణమే ఫిట్నెస్ డ్రైవ్ నిర్వహించాలి..

**విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి సురేష్ యాదవ్..**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు విద్యాసంస్థల యాజమాన్యాలు పైకి అందమైన రంగులు కొడుతూ.. ఫిట్నెస్ లేని బస్సులలో విద్యార్థులను తరలిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఆర్టీఏ అధికారులు తక్షణమే ఫిట్నెస్ డ్రైవ్ నిర్వహించని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని సురేష్ యాదవ్ హెచ్చరించారు.

### ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థల యాజమాన్యాలు..

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్..**

బస్సు ఫీజుల విషయంలో రాజీపడని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు బస్సుల నిర్వహణలో మాత్రం రాజి పడడం దురదృష్టకరం. కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను సైతం పాటించడం లేదు. మరికొన్ని బస్సులపై కళాశాలల పేరు ఉంటే వాటిలో పాఠశాలల విద్యార్థులను తరలిస్తున్నారు. ఓ నర్సింగ్ కళాశాలలో టూరిజం బస్సులో విద్యార్థులను తిప్పుతున్నారు. తక్షణమే ఆర్టీవో అధికారులు చర్యలు తీసుకోవాలని పరమేష్ డిమాండ్ చేశారు.

### కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ఫిట్నెస్ బస్సులు నడపడం లేదు..ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి..



కార్పొరేట్ విద్యాసంస్థలు ఫిట్నెస్ ఉన్న బస్సులను నడపడం లేదు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో ప్రయాణింపజేస్తున్నారు. బస్సు డ్రైవర్లుగా తక్కువ జీతాలకు వస్తారని 60 సంవత్సరాలు పైబడిన వారిని డ్రైవర్ గా పెట్టుకోబడుతున్నారు. వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ఆర్టీవో అధికారులు ప్రతి విద్యాసంస్థలకు సంబంధించిన నెలకు ఒకసారి ఎంక్వయిరీ చేయాలి. ఒక బస్సుకు 40 సీట్లు ఉంటే కార్పొరేట్ విద్యాసంస్థలు 60 నుంచి 70 మందిని తీసుకొని వెళుతున్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీవో అధికారులకు కంప్లైంట్ చేసిన ఇంతవరకు విద్యాసంస్థల పైన విచారణ జరిపించలేదు. దీనిపై ఆందోళనలు చేస్తామని కుళ్లాయి స్వామి హెచ్చరించారు.

### ఆర్టిఏ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి..

**ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మూర్తి**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని బస్సులలో విద్యార్థులను తరలిస్తున్నాయి. తక్షణమే ఆర్టిఏ అధికారులు ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మూర్తి డిమాండ్ చేశారు.

# జనసేన నేత " ల్యాండ్ లడాయి"



జనసేన నేత పవన్ కళ్యాణ్ తో మంజునాథ్ గౌడ్



బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందున్న రాగుల బాండ్రావప్ప



రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచిన కర్నాటక వాహనాలు

**బళ్లారి ఆసుపత్రిలో ఉన్న సిద్దప్ప పై వీరంగం**

**కిడ్నాప్ చేసి డి. హీరేహాళ్ పోలీసులకు అప్పగింత**

**కర్నాటకలోని రాంపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవహారం**

**సివిల్ కేసు పరిష్కారంలో ఆంధ్ర పోలీసుల అత్యుత్సాహం**

**వారం రోజులుగా సిద్దప్పను చితకబాదిన పోలీసులు**

**3 బొలేరోలు, 2 ట్రాక్టర్లు స్టేషన్ కు తరలింపు.**

**ఖాళీ బాండ్ పేపర్ల పై సంతకాలు**

**మనస్థాపం చెందిన తండ్రి బాంద్రావప్ప**

**పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం**

**బళ్లారి విమ్స్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స**

**అప్రమత్తమై వాహనాలను వదిలిన పోలీసులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు కురుబ మంజునాథ గౌడ్ "ల్యాండ్ లడాయి" అటు కర్నాటక, ఇటు ఆంధ్రలో చర్చనీయాంశంగా మారింది. కర్నాటకలోని చిత్రదుర్గం జిల్లా మొలకాల్మూరు తాలూకా రాంపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బాండ్రేవుకు చెందిన రాగుల బాంద్రావప్ప కుమారుడు రాగుల సిద్దప్ప తో ఏడాది క్రితం జనసేన నాయకుడు మంజునాథ్ గౌడ్ క్రయవిక్రయాల లావాదేవీలు జరిపాడు. ఆక్రమంలోనే ఇద్దరి మధ్య విబేధాలు వచ్చాయి. భూమి కొనుగోలు కోసం తానిచ్చిన రూ.42 లక్షలు వెనక్కి ఇవ్వాలని జనసేన నాయకుడు మంజునాథ డిమాండ్ చేశాడు. చివరికి గ్రామ పెద్దలతో పంచాయితీ పెట్టించారు. రాగుల బాంద్రావప్ప కుమారులు రాగుల సిద్దప్ప అతని తమ్ముడు రాగుల హనుమంతుతో పాటు గ్రామ పెద్దలు కూడా డబ్బు ఇవ్వడానికి గడువు కోరారు. ఈ లావాదేవీలతో సతమతమైన సిద్దప్పకు బీపీ పడిపోవడంతో బళ్లారిలోని బీకే శ్రీనివాస్ రావు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు చేరాడు. అది తెలుసుకున్న మంజునాథ గౌడ్ గడువు కూడా పూర్తి కాకముందే సిద్దప్ప చికిత్స పొందుతున్న ఆసుపత్రికి తన అనుచరులతో వెళ్లి సెలైన్ పీకి పడేసి, జీపుల్లో కిడ్నాప్ చేసి డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి పోలీసులకు అప్పచెప్పినట్లు కుటుంబసభ్యులు, బంధువులు వాపోయారు. పోలీసులు వారం రోజులుగా పోలీస్ స్టేషన్ లో ఉంచి, చితకబాదినట్లు బంధువులు తెలిపారు. గ్రామ పెద్దలను పిలిపించి, నేలపై కూర్చోబెట్టి వంచాయితీ చేసినట్లు చెప్పారు. గతంలో మా ఆధ్వర్యంలో జరిగిన పంచాయితీ గురించి వివరించినా పోలీసులు ఒప్పుకోలేదు. తక్షణమే మంజునాథ గౌడ్ కు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించాలని హుకుం జారీ చేశారు. అక్కడి నుండి రాయదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎంతకీ పంచాయితీ తెగకపోవడంతో సిద్దప్పకు చెందిన 3 బొలేరో వాహనాలు, రెండు ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ కి తెప్పించారు. భూక్రయ విక్రయాలు జరిపిన రాగుల సిద్దప్పతో పాటు, ఈ లావాదేవీల్లో ఎటువంటి సంబంధం లేని సిద్దప్ప తమ్ముడైన రాగుల హనుమంతును కూడా స్టేషన్ కు పిలిపించి రెండు రోజులుగా వేదించినట్లు సమాచారం. చివరకు పెద్దమనుషుల ద్వారా డబ్బు కట్టడానికి ఒప్పించి, అందులో రూ.10 లక్షలు వసూలు చేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.

### జన సేన నాయకుడికి పోలీసుల వత్తాను:

కర్నాటకలో జరిగిన సివిల్ వ్యవహారం పై జనసేన నాయకుడికి రాయదుర్గం పోలీసులు వత్తాను వలికడం పై నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. పోలీసులు అత్యుత్సాం ప్రదర్శించి వారం రోజుల నుండి పెద్ద కుమారుడిని స్టేషన్ లో ఉంచడం, ఈ ఆర్థిక వ్యవహారాలతో ఎటువంటి సంబంధం లేని తన చిన్న కుమారుడు రాగుల హనుమంతు ను కూడా రెండు రోజులుగా వేధించడం, వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించడంతో మనస్థాపం చెందిన తండ్రి రాగుల బాంద్రావప్ప ఆదివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రస్తుతం బాంద్రావప్ప చావు బతుకుల మధ్య బళ్లారి విమ్స్ ఆసుపత్రిలోని ఐసీయూ లో చికిత్స పొందుతున్నాడు. బాంద్రావప్ప ఆత్మహత్య కు పాల్పడిన సంఘటనను తెలుసుకున్న పోలీసులు స్టేషన్ లో ఉంచిన వాహనాలను హడావిడి గా బయటకు పంపించేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### సివిల్ కేసుల్లో పోలీసులు పంచాయితీ ఎలా చేస్తారు?

**చిందనూరు నాగరాజు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి**

ఎక్కడో కర్నాటక లో ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగిన భూతగాదా లావాదేవీలకు సంబంధించిన సివిల్ కేసుపై రాయదుర్గం పోలీసులు వంచాయితీ ఎలా చేస్తారు? అధికారం లో ఉన్న వారు ఏమి చెప్పినా చేస్తారా? అదే సామాన్య ప్రజలు సివిల్ కేసు పై స్టేషన్ కు వస్తే పోలీసులు ఇలాగే ఎందుకు చేయడం లేదు. పెద్దలకు ఓ న్యాయం, పేదలకు ఓ న్యాయమా? అదికూడా ఐదు వాహనాలను ఎలా పోలీస్ స్టేషన్ కు రప్పించారు. ఖాళీ బాండ్ పేవర్ల పై సంతకాలు ఎలా చేయిస్తారు? పోలీస్ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో రాగుల బాంద్రావప్ప కు జరగరానిది జరిగితే బీఎస్పీ పార్టీ చూస్తూ ఊరుకోదు. రాగుల బాంద్రావప్ప కుటుంబానికి అండగా పోరాటాలు చేస్తాం.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలో శుభయశ్రీ సారీస్ ప్రింటింగ్ యూనిట్ లో మంగళవారం వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో యంఈడిపి కార్యక్రమంలో కలంకారి బ్యాగ్స్ తయారీ మీద మహిళలకు 17 సెప్టెం బరు నుండి నవంబర్ 3 వరకు నిర్వహిం చారు. ఈ బ్యాచ్ వారికి ఆర్థిక అక్షరా స్యత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైనా న్స్ లిట్రసి కౌన్సిలర్ వీర మారుతి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు పొదుపును అలవాటు చేసుకోవాలని తెలిపారు. భారత ప్రభు త్వం సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలన్నారు. అన్ బ్యాంకు రుణాలు తమ జీవనో పాధికి వినియోగించుకోవాలను, అనవ సర ఖర్చులు చేసుకోకూడదని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని తెలిపారు. వర్డ్ ఎన్జీవో ప్రెసిడెంట్ యశోద మాట్లాడుతూ హ్యాండ్ కలంకారి బ్యాగ్స్ తయారీ బ్యాచ్ ముగిసిన మహిళలను ఉద్దేశి స్తూ ఈ



కార్యక్రమాన్ని చక్కగా వినియోగిం చుకొని, వారి నైపు ణ్యాన్ని పెంచుకోవా లని, ఉపాధి కల్పించుకోవాలని ఆర్థిక అభివృద్ధి కావడానికి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వివరించారు. బ్యాంకు ఇచ్చు రుణా లు సక్రమంగా చెల్లించాలని, రుణాలను జీవనో పాధికి వినియోగిం చుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలో ఆర్ సిటీ సత్యసాయి జిల్లా డైరెక్టర్ శాంతి ప్రియ, ఆర్థిక అక్షరాస్యత పై అభ్యర్థులకు కౌన్సి లింగ్ ఇచ్చారు. శిక్షణలో యస్ హెచ్ హెచ్ జి మహిళలు , కలంకారి బ్యాగ్స్ ట్రైనింగ్ మాస్టర్, వర్డ్ ఎన్జీవో సంస్థ స్టాఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు

## విజేతలకు బహుమతులు అందజేత

**కదిరి, మేజర్ న్యూస్:** శాస్త్రీయ దృక్పదానికి చెకుముకి పరీక్షలు, సామాజిక సమస్యల పరిష్కారంలో శాస్త్రీయ విజ్ఞానం కీలకమని, జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్న కృష్ణ పేర్కొ న్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక కదిరి శాఖ పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష విజేతలకు మండల స్థాయి పరీక్షలు నిర్వహించిన, జిల్లా స్థాయికి బృందాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విజేతలకు ప్రశంసా పత్రాలు అందించారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని, మూఢ నమ్మకాల నిర్మూలనకు, పోటీ పరీక్షల సరళిని అర్థం చేసుకోవడానికి జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈఓ ఎంఈఓ -2 ఓబుళరెడ్డి పేర్కొన్నారు. కదిరి మండల స్థాయి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల నుంచి 9 టీములు, ప్రైవేటు పాఠశాలల నుంచి 14 టీముల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగం నుంచి



వేమన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.మహమ్మద్ ఫైజల్, కె.సంతోష్, ఎ.షా ఫైజల్ లు ప్రైవేట్ పాఠశాలల విభాగం నుంచి వాల్మీకి ఉన్నత పాఠశాలకు చెందిన జి.కృష్ణ రిషిత, కె.చిద్విలాస్ రెడ్డి,కె. యజ్ఞదీప్ నాయక్ లు,నవంబర్ 23న జరిగే జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికయ్యారని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బి.నరసారెడ్డి పేర్కొన్నారు. హాజరైన విద్యార్థులు అందరికీ ప్రశంసా పత్రాలు పాటు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కె.వీరాస్వామి, కె.నాగ బసిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఎంపీడీవోకు వినతి

**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ మండ లంలోని పట్నం పాత సొసైటీ కార్యాలయం వద్దన్న పంచాయతీ వరకు గత రెండు సంవత్సరాలగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదని, దీనితో రైతు ఆవుల నారాయణస్వామి ట్రాన్స్ఫార్మర్ నుంచి విద్యుత్ కనెక్షన్ ఇచ్చారని పేర్కొ న్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ నుంచి విద్యుత్ కనెక్షన్ ఇస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఎంపీడీవో పోలప్ప దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం మీరు కూడా బోరుబావిలో పుష్క లంగా ఉన్నాయని తెలియజేశారు. స్పందించిన ఎంపీడీవో పట్నం గ్రామంలోని పై తెలిపిన బోరుకు విద్యుత్ కనెక్షన్ వెంటనే ఇవ్వడానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు పివి రమణప్ప, వి. శ్రీనివాసులు, హరి, నాగరాజు, వెంకట నారాయణ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులకు జీవన ప్రమాణ పత్రాలు జారీ

**కదిరి, మేజర్ న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు, సర్వీస్ లో ఉండి చనిపోయిన ఉద్యోగుల భార్యలకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పింఛన్ పునరుద్ధరణకు జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని కదిరి డిపో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన సలహాదారు హరి మోహన్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 5 వతేది బుధవారం కదిరి డిపో ఆవరణలో యూనియన్ ఆఫీసు లో



సమావేశం ఏర్పాటు చేస్తున్నామని కార్యదర్శి భాష తెలిపారు. పింఛన్ దారులు తమ ఆధార్,పి.పి.వో తో సమావేశంన కు హాజరు కావాలన్నారు. జీవన ప్రమాణ సర్టిఫి కేట్స్ ను రిటైర్డు డ్రైవర్ బాల శ్రీరాములు సొంత ఖర్చుతో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా లైఫ్ సర్టిఫికేట్స్ ఇవ్వనున్నారు. కావున రిటైర్డు ఉద్యోగులు తప్పనిసరిగా సమావేశానికి రావాలని జాయింట్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ట్రెజరర్ నరసింగరావులు తెలిపారు.



## మండల స్థాయి చెకుముకి లో విజేతలుగా నిలిచిన రెయిన్బో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలలో వరుసగా మూడవ సంవత్సరంలో కూడా అద్భుతమైన ప్రతిభను సాధించి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో వై.రత్నశేఖర్ రెడ్డి (పదవ తరగతి), సి. ఆయేషా(9 వ తరగతి), కే. రోహిత్ కుమార్ రెడ్డిని (8 వ తరగతి) ఎంపికైన వారిలో ఉన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం. జయసింహారెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు అయిన డి.జనార్దన్ రెడ్డి( బయాలజీ),యం.ఇనాయత్(భౌతిక శాస్త్రం),జి. మంజు నాథ్ (రసాయన శాస్త్రం),కే. ప్రతాప్ (గణిత శాస్త్రం),కే. ముత్యరాజు (సాంఘిక శాస్త్రం) వారిని ప్రధానోపాధ్యాయులు సత్కరించడం జరిగింది.

# ఉపాధి కోసంశిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల కోసం ఎదురుచూపు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లోని గ్రామీణ ప్రాంతాల్లో నుంచి ఎక్కువ వ్యవ సాయ ఉపాధి కూలీ లు అధికంగా ఉన్న మహిళలకు ఓడిసి బీసీ హాస్టల్లో ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. మొత్తం 142 మంది మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ సర్టిఫికెట్లు, సబ్సిడీ లోన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ పొందిన మహి ళలకు ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదు. వెంటనే మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వాలని మంగళవార జిల్లా కార్యదర్శి బి. కదిరప్ప గారు తీవ్రంగా స్పందిం చారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు శిక్షణ కాలంలో నెలకు ఇచ్చే ప్రోత్సాహక సాయం కూడా ఇవ్వలేద న్నారు.గ్రామీణ ప్రాంత మహిళలు 142 మహిళలకు న్యాయం చేయకపోతే తక్షణమే కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకు పోతామని, శిక్షణ పొందిన మహిళలకు న్యాయం జరిగేంత వరకు పోరాడు తామన్నారు. అనం తరం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండ ల కార్యదర్శి చలపతి, మనోహర్, శిక్షణ పొందిన మహిళలు లావణ్య,కాంతమ్మ, నాగజ్యోతి, స్వర్ణలత, అశ్విని, గౌస్య, సాజియా, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా దాల్వటం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ జీర్ణోద్ధారణ కార్యక్రమం

**హిందూపురం మేజర్ న్యూస్:-** రూరల్ మండలం సరిహద్దులో ఉన్న కర్ణాటక ప్రాంతం లోని దాల్వాటం లో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ జీర్ణోద్ధారణ, కుంబాభిషేక కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎంతో చరిత్ర గల పురాతనమైన ఆలయాన్ని దాతల సహకారంతో నూతనంగా చూడముచ్చటగా నిర్మించారు. అశేష భక్తుల నడుమ వేద మంత్రాలతో మూడు రోజులపాటు దేవాలయ జీర్ణోదరణ,కుంబాభిషేక కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. వేదమంత్రాలతో గణపతి పూజా, సుబ్రమణ్య పూజ,గంగా పూజ,కలశ స్థాపన,నవగ్రహ హెూమం, మృత్యుంజయ హెూమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి సమేత లక్ష్మీదేవి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తుల పాల్గొని ఆలయ జీర్ణోద్ధారణ



కార్యక్రమం తిలకించి స్వామివారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు హిందూపురం డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరీ ట్రస్ట్ చైర్మన్ బి.నవీన్ నిచ్చల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.




## వరి పంటను పరిశీలించిన ఏవో లోకేశ్వర్ రెడ్డి

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని యన్పీకుంట, వంకమద్ది గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా వరి నాలుగు ఎకరాలలో సాగు చేస్తున్న రైతు ఆవుల కొండారెడ్డి పొలాన్ని పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం వరి గింజ నిండేదశ లో ఉండి అక్కడక్కడ కాండం తొలుచు పురుగు, కంకి నల్లి, అగ్గి తెగులు ఉండడం గుర్తించారు. వీటి నివారణకై కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 2గ్రా./ లీ లేదా ప్రొఫినోఫాస్ 2 ఎంఎల్/లీటరు ట్రై సైక్లోజోల్ 75% 1గ్రా./లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతు పి.జి.భాస్కర్ రెడ్డి 4 ఎకరాలలో సాగు చేసిన ఆముదం పంట పరిశీలించిన పిదప ఎటువంటి చీడపీడల సమస్య లేదని ఆరోగ్య వంతమైన పంటతో మంచి దిగుబడి లభించిందని రైతు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఈ ఆముదం పంట వేరుశనగలో 2మీ. ఒకసాలు వేయడం వలన రెండు పంటలు కలిపి అధిక ఆదాయం పొందవచ్చున్నారు. అలాగే వంకమద్ది గ్రామంలో సాగు చేస్తున్న వేరుశనగ (రబీ ), మినుము ( లేట్ ఖరీఫ్) పంటలను ఆయా రైతులు రవీంద్ర, చంద్రశేఖర్, గంగయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది తో పొలాలను పరిశీలించడం జరిగింది.

# మోకాళ్ల రోగుల శస్త్రచికిత్సలు విజయవంతం

- పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి
- సత్యకుమార్ యాదవ్





శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయడం లో భాగంగా 25 మంది మోకాలి రోగులకి శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రారంభమైన ఒక ముఖ్యమైన సామాజిక సేవా కార్యక్రమం ఫలవంతమైం దన్నారు. ధర్మవరం ప్రాంతానికి చెందిన మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 25 మంది రోగులు, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో బెంగళూరులోని వైదేహి హాస్పిటల్‌కు ప్రత్యేక బస్సు ద్వారా పంపబడ్డారు.నవంబర్ 4, మంగళవారం ఆ 25 మంది రోగులు వైదేహి హాస్పిటల్‌లో శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాద వ్ హర్షం వ్యక్తం చేస్తూ అన్నారు. ధర్మవరం ప్రజల ఆరోగ్యమే నా ప్రధాన లక్ష్యం. మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత శస్త్రచికిత్సలు అందించడం ద్వారా నిజమైన సేవను అందిస్తున్నాం. సంస్కృతి సేవా సమితి వంటి సేవా సంస్థలు ప్రజల ఆరోగ్య భద్రతకు ముందుకు రావడం చాలా గొప్ప విషయం. శస్త్రచికిత్స ఖర్చులు, వైద్య సేవలు, హాస్పిటల్‌లో ఉన్నతమైన చికిత్సా సదుపాయాలన్నీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందించడం గర్వించదగ్గ అంశం. సేవ చేయడం ద్వారానే మనిషి జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుంది. భవిష్యత్తులో మరింతమంది ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడానికి కృషి చేస్తాం అన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గొట్లూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొట్లూర్ జడ్పీహె చ్ఎస్ పాఠశాల విద్యార్థులు పట్టణములోని ఆర్డీటి స్టేడియంలో జరిగిన శ్రీ సత్య సాయి జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడి బాలబాలికల జట్టుల ఎంపికలో పాల్గొని ప్రతిభ ఘనపరిచి జిల్లా జట్టుకు ముగ్గురు విద్యార్థులు స్టాండ్ బైగా ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ జగన్నాథం ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన ముగ్గురు విద్యార్థులలో కుమార్ పదవ తరగతి, జాకీర్ పదవ తరగతి, మహమ్మద్ తొమ్మిదవ తరగతి ఉన్నారన్నారు. అదేవిధంగా స్టాండ్ బాయ్స్ గా కె విజయ్ పదవ తరగతి వ్యూహిత వర్షిని పదవ తరగతి ఎంపికైనారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ హెడ్మాస్టర్ జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎంపికైన విద్యార్థులు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి కబాడీ టోర్నమెంటులో శ్రీ సత్యసాయి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

## చింతల పల్లి పంచాయతీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### మండల అధికారులను కోరిన మహేష్ చౌదరి



ధర్మవరం రూరల్,(మేజర్ న్యూస్): మండలంలోని చింతలపల్లి పంచాయతీ లోని వసంతపురం గ్రామంలో నెలకొన్ని పలు సమస్యలు పరిష్కరించాలని టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం ఆయన ఎంపీడీఓ సాయిమనోహర్, డిప్యూటీ ఎంపీడీఓ వెంకటేష్ ఆర్డబ్ల్యూఎస్ జేఈ వెంకటేష్ తో కలిసి గ్రామంలో పర్యటించి పలు సమస్యల పరిష్కారంకోసం చర్చిం చారు. గ్రామంలో అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా అయ్యేవిధంగా తాగునీటి పైపులు మం జూరుచేయాలని కోరారు. అదేవిధంగా స్మశానవాటిక వద్ద వాటర్‌ట్యాంకు ఏర్పాటుచేయాలని, స్మశానవాటిక అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్, రహదారులను బాగుచే యాలని అధికారుల దృష్టికి తెచ్చారు. దీంతో అధికారులు స్పందించి సమస్యలను పరిష్కారం కోసం నిధులు విడుదల చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, టీడీపీ నాయకులు విజయసారథి, ఏగినాటిరమణ, నారాపురుపోత్తం, నాగేంద్రప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూగూరు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు 31వ వార్డు టిడిపి ఇంచార్జ్ సుమో శీన ఆధ్వర్యంలో పట్టణంలోని సుగూరు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గా ఎంపికైన వైసి చంద్రశేఖర్ ను, కమిటీ డైరెక్టర్ అశ్వర్థమ్మ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబికగణ, మోహన్మోహన్, కాలువ రఘునాథ్, లోకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి టీడీఎస్ నిధులు పంపిణీ చేయండి

### -సబ్ రిజిస్టర్ కు వినతిపత్రం అందించిన సర్పంచ్ సాకే తిరుపాల్



రాప్తాడు మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీల అభివృద్ధికి టీడీఎస్ నిధులు పంపిణీ చేయాలని రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్ అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 జూలై నెల వరకు టీడీఎస్ నిధులు పంచాయ తీలకు జమాయాయని అప్పటినుండి టిడిఎస్ నిధులు పంచాయతీలకు పంపిణీ చేయలేదని వెంటనే పంచాయతీకి రావలసిన నిధులను వెంటనే పంపిణీ చేసి పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు టీడీఎస్ నిధులు రాక పంచాయతీ కార్మికుల జీతాలు శానిటేషన్ తదితర మౌలిక వస్తున్న రూపకల్పనకు ఇబ్బందికర పరిస్థితిలో ఎదుర్కొంటున్నామని అధికారుల స్పందించి టీడీఎస్ నిధులు వెంటనే జమ చేయాలని అన్నారు.

## 10న కర్నూలు లో జరిగే ధృడసంకల్పదీక్షను తరలిరండి

### -ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయసంఘం నేతలు కరపత్రాలు విడుదల



ధర్మవరం రూరల్,(మేజర్ న్యూస్ ): వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చాలనే డిమాండ్ తో ఈనెల 10న కర్నూల్లో 2025మంది వాల్మీకి బోయలతో ధృడసంకల్పదీక్ష చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయసంఘం , జిల్లా అధ్యక్షులు తలారి రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఎదురుగా వాల్మీకి విగ్రహం వద్ద ధృడసంకల్పదీక్షకు సంబంధి చిన కరపత్రాలను వాల్మీకులను కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చే విషయంపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొండివైఖరి ప్రదర్శిసు న్నాయన్నారు. ఈ ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ కర్నూల్లో ధర్నా చౌక్ నందు వాల్మీకి విగ్రహం ఎదురుగా ధృఢసంకల్పదీక్షను నిర్వహిస్తున్నా మని. ఈదీక్ష కార్యక్రమానికి వాల్మీకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు చింతకాయలనరేష్, బోయ రవి చంద్ర,బాచి, మంజు, బోయ నరసింహులు, సులకరామయ్య, తలారి బాబయ్య, వంటరవి, నాగేంద్ర, వంట రాము, అంగజాల నరేష్, రాజప్ప, ముత్యాలు, నారాయణ, చీమల జయ, నరసింహ, నారాయణస్వామి, వెంకటేశు, చలపతి, తదితరాలు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యమే మా లక్ష్యం

- ప్రజా శ్రేయస్సు కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ - హరీష్ బాబు వ్యాఖ్య



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా రాత్రి ప్రజలు నిర్విరామంగా శ్రమిస్తున్న వ్యక్తి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అని మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు . ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు నుండి స్మశాన వాటిక వరకు రహదారి మీద గ్రావెల్ పరచే పనులు ప్రారంభించారు. ఈ పనులు రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు హరీష్ బాబు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రహదారి అభివృద్ధి పనులు ఇప్పుడు వేగంగా ముందుకు సాగుతున్నాయి. మంత్రి సత్యకుమార్ యాదవ్ పట్టణంలోని ప్రతి ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీ, ఫ్లైఓవర్ మరియు పౌర సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కదిరి గేటు వద్ద నిర్మించబోయే కొత్త ఫ్లైఓవర్‌కు సంబంధించిన పలు సాంకేతిక, పరిపాలనా అంశాలు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ధర్మవరం పట్టణ రవాణా వ్యవస్థ మరింత సులభతరం అవుతుంది. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను తీర్చడానికి కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు అన్నారు.

## వాలీబాల్ క్రీడల్లో జాతీయస్థాయికి ఎంపికైన మాంటిస్సోరి ఎలైట్ పాఠశాల విద్యార్థి



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొల్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలైట్ పాఠశా లలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మంజునాథ్ ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయికి ఎంపికయ్యాడని మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ సమీరా రెడ్డి , ఎండి కృష్ణ భరత్ లు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్ పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం సంపాదించిన మంజునాథ్ ఈనెల 1వ తేదీ నుండి నాలుగో వరకు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన మంజునాథును ఇండియన్ వాలీబాల్ కెప్టెన్ కృష్ణంరాజు అభినందించారు అదేవిధంగా పాఠశాల యాజమాన్యం మంజునాథను , పాఠశాల కోచ్ టిప్పు సుల్తాన్ న్ని అభినందించి జాతీయ క్రీడల్లో కూడా రాణించి దేశానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కదిరి రైల్వే గేట్ సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి (20 – 30 సంవత్సరాలు వయసు) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. జి ఆర్ పి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుని కదిరి గేట్ సమీపంలో గల గుజిరి షాపులో వేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇదే తీరులో రైల్వే పట్టాల పక్కన ఓ చెట్టు కింద కూర్చొని, రైలు వస్తుందగా క్షణాల్లో రైలుకు అడ్డం పోగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడు నీలం రంగు షర్టు, నలుపు రంగు షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ వ్యక్తి వివరాలు ఎవరైనా తెలిసి ఉంటే సెల్ నెంబర్ 8978656463 కు గాని 9951325345కు సంప్రదించాలని తెలిపారు. తదుపరి ధర్మవరం జీఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రహదారి సమస్య పరిష్కరించిన అధికారులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల – కదిరి రహదారి నుండి మల సముద్రం గ్రామపంచాయతీ బూ దిలివాండ్లపల్లి గ్రామానికి వెళ్లే దారికి ఇతరులు అంతరాయం కలిగిస్తున్నారని తహశీల్దారుకు గ్రామస్తులు అర్జీ ఇవ్వడం జరిగింది. ఇచ్చుకున్న అర్జీ పై తహసీల్దార్ మారుతి, సీఐ బోయశేఖర్, స్థానిక సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి స్థానిక పెద్దలు సమక్షంలో సదరు దారికి అంతరాయం కలిగిస్తున్న వారితో చర్చించి మాట్లాడి దారికి అంతరాయం కలగకుండా రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. అలాగే గ్రామానికి వెళ్లే దారి గుంతల మయంగా ఉన్నందున ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బంది అవుతుందని తెలిపినందున, అధికారుల చొరవ తీసుకొని సదరు గుంతలను స్టోన్ డస్ట్ ద్వారా పూడ్చి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# దీపస్తంభంపై సంస్కృత శాసనం అక్కడే మరో తెలుగు శాసనం

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం పాత దేవరపల్లి లో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ గుడిలో దీపస్తంభంపై సంస్కృత శాసనం, పక్కనే రాతి పలకపై తెలుగు శాసనం గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. చారిత్రక పరిశోధకుడు బుక్కపట్నం గోపి శాసనాలను గుర్తించగా మైనా స్వామి వాటిని పరిష్కరించారు. దీపస్తంభంపై కన్నడ భాషలో రాసిన సంస్కృత శాసనం "శుభమస్తు... సంభూత ధాత్రి త్రిత్వం ప్రరోహ" అని మొదలవుతున్నది. త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల కృపతో భూమండలం అభివృద్ధి చెందుతుంది అని అర్థం. కనకగిరి కి చెందిన జగపతి రాజు అని, ఊరి పేరు రాజు పేరు పేర్కొంటున్నది. బహుశః జగపతి రాజు చెన్నకేశవాలయానికి దీప స్తంభాన్ని బహూకరించి ఉంటాడని మైనాస్వామి వివరించారు. ఇలా ఉండగా గుడి ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న రాతి పలక శాసనాన్ని తెలుగులో శాలివాహన శకం 1514,



అంటే సామాన్య శకం 1592 నాడు రాసినట్టు చరిత్రకారులు చెప్పారు. విజయనగర సామ్రాజ్య రెండో రాజధాని పెనుకొండ నుంచి పాలన సాగిస్తున్న అరవీటి వంశానికి చెందిన ఒకటో వెంకటపతి రాయల హయాంలో చేసిన భూదాన అంశాన్ని తెలుగు శాసనం తెలుపుతున్నదని మైనాస్వామి తెలియజేశారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవాలయానికి సుమారు 120 ఎకరాల మాన్యం ఉందని ప్రధాన అర్చకులు మాధవాచార్యులు తెలిపారు.

# పుట్టపర్తి బస్ స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా తీర్చిదిద్దండి

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** - ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నందున పుట్టపర్తిలోని బస్ స్టేషన్ ను అధునాతన మోడల్ స్టేషన్ గా రూపుదిద్దాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పర్యవేక్షించడానికి మంగళవారం పుట్టపర్తికి వచ్చిన ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నుండి హైదరాబాద్, విజయవాడ, చెన్నై ,తిరుపతి ప్రాంతాలకు ఏసీ బస్సులను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేయడం స్వాగతిస్తూ ఉన్నామని అయితే డబ్బు చెల్లించి ప్రయాణం చేసే వినియోగదారులకు సరైన సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు.జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నుండి జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు ప్రతిరోజు బస్సులను తిప్పాలని,తిరుపతి– మదనపల్లి మధ్య నడుపుతున్నటువంటి మినీ బస్సులను పుట్టపర్తి – అనంతపురం నకు నడిపినట్లయితే వినియోగదారులకు ఇబ్బందులేకుండా ఉంటుందన్నారు. మహిళలు, వృద్ధులు అత్యధికంగా బస్సు ప్రయాణం సాగిస్తున్నందున బస్ స్టేషన్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.



## బాలేపల్లి తాండ లో కోటి సంతకాలు సే కరణ

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బాలేపల్లి తండా పంచాయతీలో మంగళవారం వైఎస్సార్సీపీ కన్వీనర్ రవి కుమార్ రెడ్డి ఆదేశాలతో సర్పంచ్ సోనాలమ్మ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్ హైటెక్ రమణ నాయక్ సంతకాలను సేకరించారు. మెడికల్ కాలేజీల ప్రవేటికరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసా గిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహ రించుకో వాలని లేదంటే కూటమి ప్రభుత్వం పై పోరాడుతూనే ఉంటామని, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ పేదలు ఉన్న త చదువుకు కృషి చేశారని, రాబోయే ఎన్నికల్లో వైస్సార్సీపీ అధికారం లోకి వస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం అవస్థలు పడుతున్న
# మండల కేంద్ర వాసులు

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాల యంనకు కూత వేట దూరంలో ఉన్న ఎగువ పేట, బెస్తవీధి నందు గత వారం రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.తాగునీరు లేక కనీసం చేసుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతు న్నామని , పంచా యతీ పాలకులకు తెలిసినా కూడా పట్టించుకోలేదంటూ ఆరోపించారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించవలసిందిగా బెస్తవీధి గ్రామ స్తులు కోరుతున్నారు.ఈ విషయమై తలుపుల మేజర్ పంచాయితీ కార్యదర్శి రమణప్ప నాయుడు తక్షణమే ఆయన స్పందించి బెస్తవీధిని సందర్శించి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## విష్యజారాలపై ప్రజలకు
# శ్రీవాణి కళాశాల విద్యార్థుల అవగాహన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలోని శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ మంగళవారం రెండవ రోజు ముదిగుబ్బ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు ఇంటింటికి వెళ్లి సీజనల్ విద్యార్థులైన మలేరియా, డెంగ్యూలాంటి జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు గురించి ప్రజలకు వివరించారు. ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా దృక్పథాన్ని గ్రామ సర్పంచ్ నరసింహులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఓఎస్ ఆంజనేయులు, యూనిట్ వన్ బాలచంద్ర పాల్గొన్నారు.






## రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలకు
# ఎంపికైన ముదిగుబ్బ విద్యార్థులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ఇటీవల అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్డీటీ స్టేడియం నందు జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి అర్చరీ పోటీలలో ముదిగుబ్బ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిమ చూపడం జరిగింది. దీంతో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. అండర్ 19 విభాగంలో ఎస్. యశ్వంత కుమారి, వి. వైష్ణవి, అండర్ 17 విభాగంలో ఏ. మహిత ఎంపికయ్యారని, ఈనెల 9వ తేదీ వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో జరిగే స్కూల్ గేమ్స్ డాక్టర్స్ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థినిలు పాల్గొంటారని స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ లు, పిడి సురేఖ, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించిన విద్యాశాఖ అధికారులు

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని మంగళవారం పెనుకొండ ఉప విద్యాధికారి రెడ్డప్ప అదేవిధంగా పరీక్షల సహాయ కమిషనర్ లాసర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఎంఈఓ లు భాస్కర్ నరసింహమూర్తి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నీట్‌లో ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్‌కు సంప్రదించండి

**డీసీవో కె.జయలక్ష్మి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదివిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓసి విద్యార్థులకు..విజయవాడలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్లో నీట్‌లో ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి కే. జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కోచింగ్‌తో పాటు భోజన వసతి కల్పిస్తుందని, ఈ అవకాశం ఉమ్మడి జిల్లా విద్యార్థులకు మంచి సదావకాశమని, ఆసక్తి గల విద్యార్థులు జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో నేరుగా, లేదా ఫోన్ నెం. 99493 54106 కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గిరిజనుల స్వాతంత్ర సమరయోధుడు భగ వాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్1 నుండి 15వ తేదీ వరకు వివిధ కార్య క్రమాలునిర్వహించడం జరుగుతోంది. విద్యార్థులకు భగవాన్ బిర్సా ముండా గురించి పలువురు వక్తలు వివ రించారు. మంగళవారం మండల కేంద్రం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ పురవీధుల గుండా నిర్వహించి మానవ హారం ఏర్పాటు చేశారు. బిర్సా ముండా గురించి విద్యార్థులు ప్రజలకు ఉపాధ్యా యులు తెలియ జేశారు. స్వాతంత్ర్య సమరంలో భగవాన్ బిర్సా ముండా చేసిన సేవలు గిరిజనులకు రావలసిన హక్కులు తదితర విషయాలు వివరించారు. .ఈనెల 15న వారి జయంతి సందర్భంగా ప్రతిరోజు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే మొక్క లు నాటడం విద్యార్థులకు, వ్యాసరచన పోటీలు, సెమినార్ నిర్వహించడం, సాంస్కృతిక కార్య క్రమాలు క్రీడలు నిర్వహించి అందులో




గెలుపొందిన బహు మతులు అందజే యడం జరుగుతుం దనీ ప్రధానోపాధ్యాయులు సతీష్, హెచ్ డబ్ల్యు ఓ సత్య నారాయణ, తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ హెచ్ఎం కావేరి, కిరణ్ కుమార్, ఉపాధ్యాయినీలు ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నటరాజ్

**బుక్కపట్నం న్యూస్:** మండలంలోని వెంకటాపురం మరియు పాముదుర్తి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులకు మొక్కజొన్న పంటపై ఎరువులు మరియు సస్యరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి అందించే పథకాల గురించి వివరించడం జరిగింది అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఈ పంట అలాగే రబీ సీజన్ సంబంధించి సబ్సిడీ విత్తనాలు గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నటరాజ్ రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.





## వక్క మార్కెట్ కు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గంలోని అమరా పురం మండలం హేలుకూరు గ్రామంలో ఏర్పాటు చేయనున్న వ మార్కెట్ కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతో కలిసి అమరాపురం మండలంలోని హేలుకూరు గ్రామంలో 318-2 సర్వే నంబర్ నందు 10 ఎకరాలలో ఏర్పాటు చేయు వక్క మార్కెట్ స్థల పరిశీల చేశారు. ఈ సందర్భంగా అధికారులు స్థానికులతో వక్క మార్కెట్ ఏర్పాటుపై పలు అంశాలలో వివరాలు అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన చర్యల అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.బివక్క మార్కెట్ కు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులతో కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎల్ఎన్ మూర్తి, మడకశిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.గురు మూర్తి, మడకశిర వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వై.వెంకటేశులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే సంగమేశ్వర స్వామి దేవాలయము నందు

# లక్షదీపారాధన..

**కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలతోరణం..**



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం మండల కేంద్రంలో వెలిసియున్న శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయము నందు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ అధికారులు అర్చకులు స్వామి వారి భక్తాదులు బుధవారం లక్ష దీపారాధన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. స్వామివారిని దర్శించుకోవడానికి జిల్లాలోని నలమూలల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారికి మృక్కులు తీర్చుకొని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి పార్వతీ పరమేశ్వరులను భక్తిశ్రద్ధలతో అభిషేకాలు వివిధ రకాల పుష్పాలతో శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి పూజిస్తారు. ముఖ్యముగా కార్తీకమాసంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష దీపారాధన, జ్వాల తోరణం కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలన్నీ మగువ ఫ్యాషన్ మాల్, గోకుల మైన్స్ ఎక్స్క్లూసివ్ పొన్నగంటి రవి మోహన్ వీరి కుటుంబ సభ్యుల సహాయ సహకారముతో అలాగే ఆకులేటి పొనుగంటి ఆర్య వారి అన్నదాన సత్రంలో తీర్థప్రసాదములు భక్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.



## శ్రీ సత్యసాయి జయంతికి 200 అదనపు బస్సులు

**ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు..**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు సంబంధించి ఆర్టీసీ సంస్థ 200 అదనపు బస్సులను ఏర్పాటు చేస్తుందని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఎండి ద్వారకా తిరుమలరావు పర్యటించారు. మధ్యాహ్నం శ్రీ సత్యసాయి మహా సమాధిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎండి ద్వారకా తిరుమలరావును శ్రీ సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు కలిశారు. అనంతరం ఎండి ద్వారకా తిరుమలరావు పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం రీజినల్ కార్యాలయంలో కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ రమేష్, చీఫ్ సివిల్ ఇంజనీర్ వెంకటరమణ తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అవకాశం ఉన్నందున 200 అదనపు బస్సులను నడుపుతామన్నారు. పోలీస్ శాఖతో చర్చించి బస్సుల పార్కింగ్, తాత్కాలిక బస్సు స్టేషన్ల ఏర్పాట్ల గురించి చర్చించారు. పుట్టపర్తికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పుట్టపర్తి బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, భక్తుల అవసరాల దృష్ట్యా ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, ముదిగుబ్బ, కదిరి, కొత్తచెరువు, మడకశిర మార్గాల మీదుగా సర్వీసులు నడపాలని కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్, డిప్యూటీ మెకానికల్ ఇంజనీర్ రమేష్ లను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని, జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లు సమన్వయంతో సౌకర్యం కల్పించాలన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## పనులు వేగవంతం చేయండి..

# ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వంతెన వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ సహకారంతో 1.20 కోట్ల సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఆర్డీవో సువర్ణ,పుట్టపర్తి కమిషనర్ క్రాంతికుమార్, డిఈ నరసింహామూర్తి లతో కలిసి పరిశీలించారు. చిత్రావతి రోడ్డు నుంచి దుర్గమ్మ దేవాలయం వరకు జరుగుతున్న పనులను పరిశీలించారు. కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేయబోయే కూరగాయల మార్కెట్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు.చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో ఎలాంటి చెత్తాచెదారం వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ కు సూచించారు.నది చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహమూర్తికి ఆదేశాలు ఇచ్చారు. చిత్రావతి రోడ్డు ఇరువైపులా అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించి, తారు రోడ్డు వేయాలని సూచించారు. పట్టణంలో అన్ని డివైడర్లకు రంగులు వేయాలని, డివైడర్ల మధ్యలో అందమైన పూల మొక్కలు లేదా పెద్ద మొక్కలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో వద్ద ఖాళీగా ఉన్న స్థలాలను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్తాచెదారం, ప్లాస్టిక్ వేసే వారిపై మున్సిపల్ అధికారులు తగిన జరిమానాలు విధించే విధంగా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పుట్టపర్తిలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించేలా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఎక్కడి చెత్త అక్కడే..

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చెత్త తొలగింపులో తీవ్ర నిర్లక్ష్యం
- ప్రధాన వార్డులో మలమూత్ర విసర్జన



**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 04:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎక్కడి చెత్త అక్కడే వేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ప్రధాన విభాగాలకు సంబంధించి ఏకంగా మలమూత్ర విసర్జన కూడా అక్కడే చేస్తున్నడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శానిటేషన్ కాంట్రాక్టర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ ఆసుపత్రి క్లీనింగ్ కు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోకుండా కేవలం తమ కార్యాలయాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకుంటున్న చెత్త వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి మార్పు



రావడం లేదు. ఇదేమి చెత్త వ్యవహారం అంటూ ఏకంగా విమర్శలు చేస్తున్నారు. బాధ్యతలను పూర్తిగా విస్మరించిన సంబంధిత అధికారుల వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్న వారు పట్టించుకోవడం లేదు. ఇందులో వారికి భాగస్వామ్యం పెద్ద ఎత్తున లభిస్తోందని అందుకే వారు నోరు మెదపకుండా ఉన్నారంటూ విమర్శిస్తున్నారు.

# మడకశిర నియోజకవర్గానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ఒక వరం

- హెచ్ఎంఎస్ఎస్ ద్వారా నియోజక వర్గంలోని 31 చెరువులకు నీటిని నింపేం దుకు కృషి
- వ్యవసాయం తాగునీరు భూగర్భ జలాల పెంపుకు దోహదం
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మడకశిర నియోజకవర్గానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ఒక వరం అని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు.మంగళవారం మడకశిర నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, హెచ్ఎ న్ఎస్ఎస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని మన్నూరు గ్రామంలోని ఎమ్ఐ ట్యాంక్ హెచ్ఎన్ఎస్ఎస్ పంప్ హౌస్ 13, బ్రీచ్ పాయింట్లను పరిశీలించారు. ఎంఐ ట్యాంక్, హెచ్ఎన్ఎస్ పంపు హౌస్ వివరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా 150 కిలో మీటర్లు కాలువ పారుతుంది. తద్వారా 31 చెరువులు నిండాల్సిఉంది. అమలాపురం చెరువు నింపడానికి 13 పంపు హౌస్ ల ద్వారా నీటిని లిఫ్ట్ చేసి పైకి తీసుకెళ్తున్నాము. డిసెంబర్ 15 నుంచి 30 లోగా ఈ నీటిని అమరాపురం చెరువుకు తీసుకెళ్ల డానికి ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నారు. మన్నూరు చెరువు దాదాపు 75 శాతం నిండింది. సముద్రమట్టానికి 750 అడుగుల ఎత్తుకు ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని తీసుకు వెళ్తున్నాం. తద్వారా ఇక్కడున్న వ్యవసాయానికి, భూగర్భ జలాలు పెరగడానికి తాగు నీటికి ఉపయోగపడుతుంది. ఈ నియోజకవర్గానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ఒక పెద్ద వరం. అమరాపురంలో ఒక్క మార్కెట్ ఏర్పాటు కోసం పది ఎకరాల కేటాయించాం. ఆ మార్కెట్ యార్డు మంజూరు కాగానే టెండర్లు పిలవడం జరుగుతుంది. దాని ఏర్పాటు కూడా అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించాం. ఏడవ శతాబ్దానికి సంబంధించిన హేమా వతి అర్చా రూపంలో లో ఉన్న శివుని ఏకైక ఆలయం ఆర్కియా లజీ ఆధ్వర్యంలో ఉంది. ఎంతో వైశిష్ట మైన దేవాలయం. ఆంధ్ర, కర్ణాటక తమిళనాడు నుంచి కూడా భక్తులు వస్తుంటారు. అక్కడ కూడా ఇంకా కొన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్య కత ఉంది. పర్యాటకం, ఆర్కియాలజీ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా దశల వారీగా ఒక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తాం, ప్రస్తుతం వెంటనే మరుగుదొడ్లు మం జూరు చేసాం. హేమావతి పంచాయితీలో తాగునీరు, రోడ్ల సమస్యలపై అక్కడి ప్రజలతో మాట్లాడడం జరిగింది. చెక్ డ్యామ్స్ కూడా కావాలని అడిగారు. వాటన్ని టిపై దృష్టి పెట్టి త్వరితగతిన ప్రారంభించడానికి కృషి చేస్తాం. మడకశిర నియోజకవర్గం ఒక మారుమూలలో ఉంటుంది. దీన్ని డివిజన్ చేయాలని స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం కూడా జరిగింది. దీనిపై ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ స్వరూప్ కుమార్, ఈఈలు, డిఈలు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ రిసిప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. మంగళవారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న,సభ్యులు, మిత్రులతో కలిసి గుమ్మగట్ట మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్నారు. మల్లాపురం వారి పెండ్లి పిలుపు మేరకు శ్రీనివాసులు దంపతుల ఆహ్వానంతో వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు మానస, నిజగుణ లను ఆశీర్వదించి ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ళ బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ ట్రైలర్ రఘు, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, గుండా మేస్త్రీ మారెన్న, పై తోట ముత్తయ్య, మిత్రులు పైగేరి హామాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## బాబా షర్ఫుద్దీన్ దర్గా ప్రెసిడెంట్ అందుమియా మృతి.. వైసీపీ కన్వీనర్ నివాళి

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కుమ్మరపేట కు చెందిన బాబా షర్ఫుద్దీన్ దర్గా ప్రెసిడెంట్ అందుమియా అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న మండల వైసిపి కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) అక్కడి చేరుకొని భౌతిక కాయంపై పూలవేసి మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభు వర్ధన్, మౌలా, హరి, శ్రీనాథ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన టీయన్ యస్ యఫ్ రామాంజులునాయుడు



**అమడగూరు, మేజర్ న్యూస్:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో యువనేత, విద్య,ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ ను టీయన్ యస్ యఫ్ రాష్ట్ర నాయకులు రామాంజులు నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి నారా లోకేష్ రామాంజుల నాయుడుని ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రామాం జులు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎంతో సేవ చేశామని, కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు, గౌరవాన్నికల్పించాలని మంత్రిని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని, పార్టీకి చెడ్డ పేరు తెచ్చేవారని సహించబోమని మంత్రి లోకేష్ తెలియజేశారు.

# హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి దర్శనం, వక్క మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 04:** మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీ శైవ క్షేత్రం హేమావతి ఎంజేరు సిద్ధేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు స్థానిక శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి ఆలయ ధర్మకర్త కరే గౌడు స్థానిక పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులతో పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం హాలుకూరు పంచాయతీ పరిధిలోని హుదుగురు గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఒక్క మార్కెట్ కు సంబంధించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలతో కలసి అమరాపురం మండలం హ లుకూరు పంచాయతీ పరిధిలో ఉండే ఉదుగూరు గ్రామంలో 318 -2 సర్వే నంబర్ నందు పది ఎకరాలలో ఏర్పాటు చేయు ఒక్క మార్కెట్ స్థల పరిశీలన చేసినారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ వెలుగు పిడి కేఎన్ నరసయ్య, పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎంపీడీవో రామారావు, ఎమ్మార్వో లక్ష్మీ నరసింహ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, హంద్రీనీవా కాలువ ఎస్సిఈ స్వరూప్ కుమార్, డి ఈ మనో నాయక్, పి ఆర్ డి ఈ వెంకటేశులు, మడకశిర వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వై వెంకటేష్లు, ఉపాధి హామీ ఏపిడి శివానంద నాయక్, అధికారులు, మరియు స్థానిక నాయకులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మాజీ జెడ్పిటిసి కె నరసింహామూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షులు రామచంద్రప్ప, జెడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఏపీఎం ముత్యాలప్ప, వ్యవసాయ అధికారి మంజునాథ్, ఇరిగేషన్ ఏఈ భార్గవ్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్లు కృష్ణమూర్తి, నవీన్ కుమార, మంజు తారక్, బిటి చెన్నప్ప, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, విద్యాధికారి వెంకటరమణ నాయక్, మాజీసర్పంచ్ కుమార్ స్వామి, ధనుంజయ, ఏపీఎంసీ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, పంచాయతీ కన్వీనర్లు తిప్పజ, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ, స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, అన్నా దాసోహ నిర్వాహకులు కెంకెర పాల్యం తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ లు శెకునప్ప, హనుమంతరాయప్ప, చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్, డీలర్ సంఘం అధ్యక్షులు బంగారు పాలెం తిప్పేస్వామి, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు, భూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు,డీలర్ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డీలర్లు యానిమేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ చిన్న మిట్ట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

## ఐదు రోజులు పాటు ప్రతిష్ట కార్య క్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న మిట్టవద్ద అత్యంత సుందరీకరణగా నిర్మాణం కార్యక్రమం పూర్తి కాబడిన శ్రీ చిన్న మిట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మాలను ఈనెల 6 నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నట్లు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడు తూ 6న ఉదయం ప్రాతః కాల సమయం లో కలశ స్థాపనతో ప్రారంభమై 10 తేదీ విగ్రహ ప్రతిష్టతో కార్యక్రమం ముగుస్తుం దని, 8 వ తేదీ నాడు ధ్వజస్తంభం ప్రతిష్ట, రాత్రి సమయంలో చెక్కభజన కార్యక్ర మం, 9 వ తేదీ నాడు దేవతామూర్తుల విగ్రహాల గ్రామో త్సవం, కేరళ వాయి ద్యాలతో పాటుగా కోలాటం జరుగుతుం దని, 10వ తేదీ బ్రహ్మ ముహూర్తంలో అయ్య ప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, అనంతరం రాత్రి 6 గంటల సమయంలో పడిపూజ కార్యక్ర మాన్ని నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధంగా ప్రత్యేకంగా హెూమం నిర్వహిం చడం జరుగుతుందని పాల్గొనదలచినవారు అందుకు సంబంధిం చిన వివరాల కొరకు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఐదు రోజు లపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కాగా 3.5 లక్షలతో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని చెరువు మండలం అల్లగుండు గ్రామానికి చెందిన ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ కేతే షణ్ముఖ శేఖర్ గౌడ్ బహుకరించారు.



## జిల్లాస్థాయిలో ఒకేషనల్ విద్యార్థుల ప్రాజెక్టుల ఎంపిక

**గాండ్లపెంట,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఒకేష నల్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికా రులు బి. కృష్ణ నాయక్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకేష నల్ విద్యార్థులు తయారు చేసినటు వంటి ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో ఈనెల 7వ తేదీన నిర్వహించే ప్రదర్శన కార్యక్రమంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు శ్రీనాథ్ రెడ్డి, రాజారత్నం, ఓబుల రెడ్డి, మురద్వావలి, చిన్నప్పయ్య ,ముంతాజ్ అలీ, ఒకేషనల్ ఉపాధ్యాయులు రజిత, కుమారి, రోషన్ పాల్గొన్నారు.



## అగళి లో పారిశుద్ధ్యపు పనులు

**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లో మంగళవారం వానాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ పారిశు ద్ధ్య సిబ్బందిచే అన్ని వీధులలో చెత్తాచెదరాన్ని తొలగిస్తూ, మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ మాట్లాడుతూ ఇండ్లతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై బట్టలు ఉతకడం వల్ల మరియు వర్షపు నీరు, నిల్వ ఉండకుండా ఇంకుడు గుంతలు తీయించుకోవాలని పారిశుద్ధ్యపు మరుగునీరు రోడ్డుపై వదలకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. నిత్యం అగళి గ్రామంలో సర్పంచులు సెక్రటరీలు వీధుల గుండా తిరుగుతూ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో పేరుకుపోయిన చెత్తాచెదరంతో పాటు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం పట్ల ప్రయాణికులు వాహన చోదకులు బాటసారులు గత లో కంటే మెరుగ్గా ఉన్నాయని దుర్గంధం దూరం చేస్తున్నారన్నారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది ప్రజలు రోడ్లపై వేసిన చెత్తాచెదరని పంచాయతీ ట్రాక్టర్లో డంపు యార్డ్ కు తరలిస్తున్నారని ఇళ్లలోని తడి పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ ట్రాక్టర్లు లో వేస్తున్నారని రోడ్లన్నీ శుభ్రంగా ఉంచుతున్నారని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

## కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా విద్యా శాఖాధికారి ప్రసాద్ బాబు, కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల తో సమావేశమై పరీక్షలకు సన్నద్ధత పై ముఖ్య సూచనలు చేశారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి పాటుపడాలని తెలిపారు. వినయంతో కూడిన విద్య మన భవిష్యత్తు ను తీర్చిదిద్దుతుంది అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు కి ప్రశంస పాఠశాల నిర్వహణ ,క్రమశిక్షణ గొప్పగా ఉంది అని, గత పదవ తరగతి ఉత్తీర్ణత,అత్యధిక అడ్మిషన్ లు పట్ల సంతృప్తిని వ్యక్తపరుస్తూ ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు ని డి ఈ ఓ ప్రసాద్ బాబు ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ మంజునాథ్, ఏ ఎస్ ఓ శ్రీనివాసులు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు త్రివిక్రమ్ రావు ,గోవింద్ రాజులు ,చిత్తయ్య ,ఎన్వీఆర్ ప్రసాద్ ,రాఘవేంద్ర ,సత్య ప్రసాద్ ,కిషోర్,వడ్లమూడి శీన తదితరులు పాల్గొన్నారు.






## పరుగు తీసిన శానిటేషన్ మేనేజర్

- గుట్టుచప్పుడు కాకుండా కార్మికులను నియమించేందుకు కుట్ర
- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పంచాయతీ
- తిప్పి కొట్టిన వ్యవహారం

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 04:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని శానిటేషన్ వర్కర్ల నియామకానికి సంబంధించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి వర్కర్లను నియమించుకునేందుకు మెడికల్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం గుట్టు చప్పుడు కాకుండా చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ప్రస్తుతం విధులు ఉన్న శానిటేషన్ వర్కర్లు సూపర్వైజర్లు అక్కడికి చేరుకోవడంతో కాంట్రాక్టర్ పరుగులు తీశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అనుబంధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇలా అనేక విభాగాలలో చెత్తను తరలించేందుకు చేపట్టాల్సిన చర్యలలో వారు చేపట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీనితో పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోయింది. భారీ మొత్తంలో నగదును వసూలు చేసి శానిటేషన్ వర్కర్లు, సూపర్వైజర్ల నియమించి ఒక్కో పోస్టుకు లక్ష నుంచి 2 లక్షల వరకు వసూలు చేసేందుకు పెద్ద ఎత్తున ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యవహారం కొనసాగిస్తే బయటపడుతుందని గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనులు ముగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న శానిటేషన్ వర్కర్లు సూపర్వైజర్లు అక్కడికి చేరుకోవడంతో సంబంధిత కాంట్రాక్టర్కు సంబంధించిన దొంగ కాంట్రాక్టర్లు అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నారని విమర్శిస్తున్నారు. సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వారు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# మూడేళ్ల బాలుడి ప్రాణాలు రక్షించిన కిమ్స్ సవీర వైద్యులు

- తొలుత న్యుమోనియాతో చీము పట్టి ఇన్ఫెక్షన్
- వాట్స్ ప్రొసీజర్తో చీము తొలగించిన వైద్యులు
- పూర్తిగా కోలుకున్న బాలుడు



**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 4:** మూడేళ్ల బాలుడికి న్యుమోనియాతో పాటు పలు రకాల సమస్యలు వచ్చి ప్రాణాపాయం సంభవించింది. ఒకటి తర్వాత ఒకటిగా పలు రకాల చికిత్సలు చేసి ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించిన అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు అతడికి ప్రాణదానం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి వైద్యులు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లికన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్. ఏ. మహేష్ డాక్టర్ సి. మనోహర్ గాంధీ, డాక్టర్. మౌనిక, డాక్టర్ పి. గిరిధర్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ హరిప్రసాద్, సిటిసర్జన్ డా. సందీప్ రెడ్డి, అనస్థీషియాలజిస్ట్ డా. రవిశంకర్ లు ఈ కేసు వివరాలు వెల్లడించారు. “తాడిపత్రికి చెందిన మూడేళ్ల బాలుడికి ముందుగా న్యుమోనియా వచ్చిందని స్థానికంగా చూపించారు. ఎంతకీ తగ్గకపోవడం సమస్యలు మరింత ఎక్కువ కావడంతో అప్పుడు కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడకు వచ్చాక బాలుడిని పరీక్షిస్తే.. న్యుమోనియాతో పాటు ఎడమ ఊపిరితిత్తి చుట్టూ చీము కూడా చేరినట్లు తెలిసింది. దాంతో ముందుగా వీడియో అసిస్టెడ్ థొరకోస్కోపీ (వాట్స్) అనే ప్రొసీజర్ చేశాము. తదుపరి అవసరమైన మరో శస్త్రచికిత్స చేసి ఊపిరితిత్తుల మరియు గుండె పనితనం పెంచి బాలుడి ప్రాణాలు కాపాడం. న్యుమోనియా అనేది ప్రధానంగా చలికాలంలో వచ్చే సమస్య. ఇది వచ్చినప్పుడు వెంటనే తగిన చికిత్స తీసుకోవాలి. అందులో ఏమైనా ఆలస్యం అయితే ఇలాగే చీముపట్టడం, ఊపిరితిత్తులు పాడవ్వడం లాంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. ముందుగానే మేల్కొంటే ఇంత తీవ్రమైన సమస్యలు, ప్రాణాపాయం లాంటివి సంభవించవు. న్యుమోనియా రావడానికి వయసుతో కూడా సంబంధం లేదు. చిన్న పిల్లల నుంచి నడివయసు వారు, వృద్ధులు... ఇలా అందరికీ రావచ్చు. అందువల్ల అది వచ్చినప్పుడు లక్షణాలు గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలి” అని వైద్య నిపుణులు చెప్పారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి చిన్న పిల్లలకు ఎటువంటి సమస్యలు వచ్చిన సమర్థవంతగా ఎదుర్కొనడానికి అంతర్జాతీయ స్థాయి అనుభవం కలిగిన ఎన్ఐసియు, పిఐసియు సేవలు కిమ్స్ సవీర హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని లిహాస్పిటల్ సీఈఓ శ్రీనివాస్ ప్రసాద్, ఎంఎస్, డా. హబీబ్ రాజా, సీఓఓ సిద్దారెడ్డి తెలిపారు.

## రాగే లింగనహళ్లి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాగేలింగన హళ్లి, బొమ్మసన పల్లి,హనుమనపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులతో మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో వేసుకునే వివిధ రకాల పంటలలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించినటువంటి వివిధ రకాల పథకాల గురించి ప్రజలకు రైతులకు వివరించారు. ఈ పంట నమోదు గురించి , నానో యూరియా, నానో డి ఏ పి ప్రాముఖ్యత,జిప్సమ్, దాని ఉపయోగాలు దాన్ని ఎలా వాడాలో రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగ,రాగి, మొక్కజొన్న, పూల పంటలను రైతులతో కలిసి సందర్శించి ఆ పంటలలో పాటించవలసిన నూతన యాజమాన్య పద్ధతులు,సస్య రక్షణ పద్ధతులను వివరించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నాగరాజు, రైతు సోదరులు, ప్రజాప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విలువైన మందులు చెత్తలో వేశారు

**ఆసుపత్రి వర్గాలపై సర్వత్రా విమర్శలు**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**
**ప్రభుత్వ ధనాన్ని ఇలా పారేస్తున్నారు**



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 04:** ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారులది ప్రత్యేకమైన చొరవ...... లక్షలు విలువ చేసే మందులను వినియోగించుకోకుండా ఇలా చెత్తలో పడేయడంలో వారు ఆరితేరారు. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ సామాగ్రి చోరీకి గురైన వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని వెనుక వైపు పడేయండి అని సూచనలు చేసిన విధంగా దానిని తూచా తప్పకుండా పాటించిన సంబంధిత ఫార్మసీ అధికారుల వ్యవహారం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం ఇలా పెద్ద ఎత్తున విలువైన మందులను పోగుచేసి పడేశారు...... వీటికి సంబంధించి ప్రజలకు ఉపయోగపడాల్సిన మందులు ఇలా చెత్తకుప్పలో పడేయడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇక్కడి అధికార యంత్రాంగం సరైన చొరవ చూపకపోవడంతో వ్యవహారం పూర్తిగా చేయి దాటిపోయిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకున్న అనేక పరిణామాలకు అధికార త్రయమే ప్రధాన కారణమని విమర్శిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా తమ పర్యవేక్షణ బాధ్యతలను మరచి ఇష్టానుసారగా వ్యవహరిస్తున్నారని తమ అందచందాలలో తీర్చిదిద్దుకునేందుకు పృభుత్వ సర్వజన ఆసుపత్రికి ఎలాంటి సంబంధం లేని వారిని ఆసుపత్రి ప్రాంగణంలో వారి ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వాస్తవాలకు దూరంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో అత్యంత దయనీయమైన దౌర్భాగ్యమైన పరిస్థితికి కారణం ఉన్నతాధికారులైన అంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఇలా లక్షలు విలువ చేసే మందులను ఏకంగా కుప్ప తొట్టిలో పడేసినట్లు పడేశారు. వాటికి సంబంధించి నివేదికలు ఉన్నాయా లేక ఆసుపత్రికి వచ్చే రోగులకు వినియోగించకుండా తప్పుదోవ పట్టించే దిశగా ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా గతంలోనూ భారీ మొత్తంలో విలువైన మందులను నగర శివారు ప్రాంతంలోని జెసి ఫంక్షన్ హాల సమీపంలో పడేసిన ఘటన కూడా చోటుచేసుకుంది. ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఇలా లక్షలు విలువ చేసే మందులను పడేయడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

### నిబంధనలకు పాతర వేశారు..

సాధారణంగా మందులు ఒకవేళ వాటి వినియోగించే సమయం పూర్తయిన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత ఉన్నతాధికారులకు పూర్తి సమాచారం అందించి వాటిని డిస్పోస్ చేయాల్సిన బాధ్యతలను సంబంధిత అధికారుల సమక్షంలో జరగాలి. అలాకాకుండా ఇలా నిర్లక్ష్యంగా పడేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ఫార్మసీ అధికారులు కారణమా లేక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు కారణమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగుతోంది.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లో ఉన్న సరస్వతి విద్యామందిర్ పాఠశాల వద్ద మంగళవారం మడకశిర, రోళ్ళ మండలాల సంయుక్తంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను %-%2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు శ్రీ రమేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. మారుతీ ప్రసాద్, కార్యదర్శి శ్రీ ఉమేష్ లు మరియు 17 ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ చెకుముకి పోటీలలో ప్రభుత్వ పాఠశాలల తరపున గౌడనహళ్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు, ప్రైవేట్ పాఠశాలల తరపున సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థుల జట్టు, మరియు రోళ్ళ మండలం నుండి బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల జట్లు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు%-%2025 కు అర్హత సాధించాయి.అనంతరం విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులను , ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 17 ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని తమ శాస్త్రీయ జ్ఞానాన్ని, ప్రతిభను ప్రదర్శించారు. వివిధ శాస్త్రీయ అంశాలపై ప్రదర్శనలు, ప్రశ్నోత్తర పోటీలను నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

## 2029లో కార్యకర్తలే రథసారథులు...

**మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయరాదు**



**లేపాక్షి మేజర్ న్యూస్:** రాబోయే 2029 ఎన్నికలో వైసిపి పార్టీ గెలిచి కార్యకర్తలే రథసారథులు ఉంటారని హిందూపురం నియోజకవర్గ సీనియర్ నాయకుడు వేణు రెడ్డి పేర్కొన్నారు మంగళవారం నాడు లేపాక్షి మండలంలో కల్లూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు , కార్యకర్తలను ఉద్దేశించి వేణు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజలతో సంతకాలు సేకరించడం జరిగిందన్నారు ,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, రాష్ట్ర బూత్ కమిటీల జనరల్ సెక్రటరీ వరుణ్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు కవితా రెడ్డి, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు విజయ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామంజి, మండల ఐటీ వింగ్ అధ్యక్షులు ఆదిరెడ్డి, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ శివశంకర్, వార్డు ఇన్చార్జ్ అంబేద్కర్ నగర్ నవీన్, సీనియర్ నాయకులు శ్రీరాములు, నాయకులు నాగిరెడ్డి మలిరెడ్డిపల్లి సోము నాయనపల్లి శేషాద్రి, మల్లన్న, జగన్నాథ్ రెడ్డి శ్రీనివాసులు ఈడిగ శ్రీనివాసులు శివప్ప నాయన పల్లి %ఎ చీ% మూర్తి రామంజి కల్లూరు రమేష్ శివ విజయ్ అశోక్ కుమార్ మల్లీ కొండూరు నరసింహప్ప బోర్ల సోము చంద్రశేఖర్ రెడ్డి టైలర్ హఫీజ్ మలిరెడ్డిపల్లి హనుమంతు చోళ సముద్రం ఉపసర్పంచ్ చంద్రశేఖర్ నాగేపల్లి శివారెడ్డి సనావుల్లా రుద్రప్ప ఆదిరాంరెడ్డి, నాయనపల్లి ఫక్రుద్దీన్,రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి ప్రవాస్ యోజన

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడానికి శ్రేణులంతా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి ధర్మవరం మండలం అధ్యక్షులు గొట్లూరు చంద్ర పేర్కొన్నారు. బిజెపి జాతీయ మరియు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ సూచన తో మండల ప్రవాస్ యోజన లో భాగంగా ధర్మవరం రూరల్ మండలంలో గొట్లూరు చంద్ర అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అమర్ దేవేంద్ర, సాకే ఓబులేసు లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీని అన్నారు. అలాంటి పార్టీలో పనిచేయడం మనందరి అదృష్టంగా భావించాలని వారు అన్నారు. భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని అన్నారు.ధర్మవరం రూరల్ మండలం లో ప్రతి పోలింగ్ బూత్ కమిటీలు , శక్తి కేంద్రాలు అదేవిధంగా వివిధ మోర్చాల కమిటీ లు పూర్తి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. భారతీయ జనతా పార్టీ విలువలు, సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని తెలిపారు. ధర్మవరం లో బిజెపి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ గారు అధికారం చేపట్టి తరువాత ఈ దేశం లో ఉన్నటువంటి అనేక రకాల సమస్యల ను పరిష్కరించారని అన్నారు.నరేంద్ర మోడీ గారి స్వదేశీ పిలుపు తో ఆత్మ నిర్భర భారత్ ద్వారా ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించేటట్లు ప్రజలను జాగృత పరచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు..రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పోతుకుంట అంగజాల రాజు, పోతుకుంట చంద్ర మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు భక్తవత్సల నాయుడు కృష్ణయ్య నేలకోట నందనాయక్ దర్శనమల ధనుంజయ చింతలపల్లి కొండయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన హీనా పైజా



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 04:** నగరంలోని పాత ఊరుకు చెందిన చిన్నారి హీనా పైజా కాకినాడ వేదికగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి కాంస్య పతకాన్ని సాధించింది. ఈనెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు కాకినాడ వేదికగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థయి పోటీలలో రింక్ 3 విభాగం లో 6 నుంచి 8 ఏళ్ల విభాగం లో కాంస్య పతకాన్ని సాధించింది. ప్రస్తుతం ఆమె నగరంలోని లక్ష్మీ సినర్జీ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతోంది. చిన్నారిని అత్యంత ప్రతిభ కనబరిచేలా కోచ్ అంజి ప్రత్యేక శిక్షణను అందించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా చిన్నారికి ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లింపు



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ మండలం లోని పదవ తరగతి చదువుతున్న 48 మంది విద్యార్థులకు సంబంధించి వార్షిక ఫీజు 6,000 ను కదిరి విద్యుత్ శాఖ శ్రీనివాస సహకారంతో హార్ట్ టు హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో చెల్లించారు. కదిరి మండలంలోని కేఎన్ పాలెం, కే. బ్రాహ్మణపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో విద్యార్థు లు అత్యధిక మార్కు లతో ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంతో ఐదు సంవత్సరాలకు మోడల్ పేపర్స్ ను, పరీక్ష సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయులు స్వరూప, రామకృష్ణ సిద్ధారెడ్డి, రఘునాథరెడ్డి, చింతా శ్రీనివాసులు, ఉషారాణి, విశ్వనాథరెడ్డి, నాగమణి, లష్కర్ నాయక్, కే. బ్రాహ్మణపల్లి ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు, ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, రవీంద్ర నాయుడు, రాజు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

**-కరువు మండలాల ప్రకటనలో జిల్లాకు తీవ్ర అన్యాయం**

**- రైతుల కష్టాలు ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా?**

**-విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు**

**అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేతుల్లో జిల్లా రైతాంగం మరోసారి దగాకు గురైందని, కరువు మండలాల ప్రకటనలో అనంతపురం జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో కూడా పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారని, అయినా ప్రజాప్రతినిధులు ఏనాడూ మాట్లాడిన పాపానపోలేదన్నారు. అధికారులు ఖరీఫ్ సీజన్‌లోని నాలుగు నెలలను పరిగణలోకి తీసుకుని సాధారణ వర్షపాతంగా ప్రభుత్వానికి నివేదిక పంపి జిల్లా రైతాంగాన్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. అక్టోబర్ 31వ తేదీన రాష్ట్రంలోని ప్రకాశం, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో కరువు మండలాలు ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 25 మండలాలను కరువు మండలాలు ప్రకటిస్తే.. పక్కనే ఉన్న అనంతపురం జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా ప్రకటించలేదని అన్నారు. జిల్లా రైతాంగానికి ఇంత అన్యాయం చేసేలా కలెక్టర్, జిల్లా అధికారులు నివేదికలు ఇస్తారా? అని ప్రశ్నించారు. కనీసం ఒక్క సమీక్ష చేశారా? అని అన్నారు. రబీ సీజన్‌కు సంబంధించి సబ్సిడీతో పప్పుశనగ విత్తనం పంపిణీలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో 40 శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తే నేడు 25 శాతానికి కుదించారని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిథ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలోనే అత్యధికంగా పప్పుశనగ సాగు చేస్తారని, అక్కడ అన్యాయం జరిగినా నోరు రాదా? మనసు లేదా? అని తెలిపారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలని, పునఃసమీక్ష చేసి కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం అధికారులతో సమీక్ష చేసి నివేదిక పంపాలని కోరారు. కలెక్టర్, ఎస్పీలు ఉన్నది ప్రజాప్రతినిధులకు గంగిరెద్దుల్లా తలూపడానికి కాదని.. మీకంటూ ఓ చట్టం, అధికారం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

### వివాదాలు,భూకబ్జాలు, అవినీతిలో కూరుకుపోయి.. మాపై విమర్శలా ?

వివాదాలు, అవినీతి బురదలో కూరుకుపోయిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందరికీ అంటించాలని చూస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జిల్లాలో, నగరంలో ఏం జరుగుతోందో అందరికి తెలుసునని, అనంతపురంలో కృష్ణ ఇంగ్లిష్‌మీడియం స్కూల్ యజమానిని వదల్లేదని, బుడగజంగాల వాళ్లను వదల్లేదు. సాయినగర్‌లో మైనార్టీ మహిళను ఎలా దూషించారో తెలుసు. చివరకు చంద్రబాబు బావమరిది, హరికృష్ణ కుమారుడైన ఎన్టీఆర్‌ను, ఆయన తల్లిని ఎలా దూషించారో అందరికీ తెలుసునని, ప్రజలే వీటి గురించి చర్చించుకుంటున్నారు. నగర శివారులోని పాపంపేటలో ఏం జరిగిందో అందరికీ తెలుసునన్నారు. చివరకు దొంగ సంతకాలు చేశారని చెబుతున్నారని, ఇలాంటి ఘటనలపై ప్రశ్నిస్తే నాపై విమర్శలు చేస్తున్నారు. ఎలాగోలా మమ్మల్ని బెదిరించి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా మా గళం నొక్కుతామంటే భయపడేవాణ్ణి కాదని అనంత స్పష్టం చేశారు. జిల్లాలో చాలా మందిని చూశాం. ఎవరు అప్రజాస్వామ్య పద్ధతిలో ఏది చేసినా ప్రశ్నిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, పసలూరి ఓబిలేసు పాల్గొన్నారు.

## పీవీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయుడును సత్కరించిన ఎంఈఓలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సుమారు 30 వేల రూపాయలు విలువ చేసి కంప్యూటర్ను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయానికి సొంత నిధులు వెచ్చించి అందించిన పీవీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయుడును మంగళ వారం మండల విద్యాధికారులు వెంకటాచలపతి, రమణప్పలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలు వసతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యాభి వృద్ధికి కృషి చేస్తున్న పీవీ నాయుడు తమ వినతి మేరకు ఎం ఆర్ సి కార్యాలయ అవస రాలు, కార్యకలాపాల నిమిత్తం సొంత నిధులు వెచ్చించి కంప్యూటర్ అందజే యడం సంతోషదా యకంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మండ లంలోని విద్యాభి వృద్ధికి తమ వంతు సాయం అందించాల న్నారు. అడిగిన వెంటనే 30 వేల రూపాయలు విలువ చేసే కంప్యూటర్ అందించిన పివి నాయుడు ఈ సందర్భంగా వారు అభినందించి, ఆపై పూలమాలలు వేసి, దృశ్యాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్ ఫర్టిలైజర్స్ లైసెన్స్ రద్దు



**అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్ :** ఆనాధికార ఎరువులు, మందులను రైతులకు విక్రయించడం, పట్టిక, రిజిస్ట్రర్‌లో సరైన వివరాలను పొందుపరచకపోవడం, స్టాక్ బుక్ ఇవ్వకపోవడం, ఎటువంటి బిల్లులు ఇవ్వకపోవడం, రైతు ఫిర్యాదు, జిల్లా కలెక్టరేట్‌లో 6ఏ కేసు నమోదు, నిబంధనలు ఉల్లంఘించడంతో నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులోని ఎన్‌ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణం లైసెన్స్ రద్దు చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అనంతపురము డివిజన్ సహాయ సంచాలకులు జీఎం ఆల్తాఫ్ ఆలీ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జెడిఏను మర్యాదపూర్వకంగా కలసిన ఏఈవోలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం (ఏఈవో)లు నూతన కమిటి సభ్యులు మంగళవారం జిల్లా జెడీఏ కార్యాలయంలో జెడిఏ ఉమామహేశ్వరమ్మను పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాళ్ల మురళీకృష్ణ,జిల్లా కార్యదర్శి గుమ్మడం ఆదినారాయణ, కోశాధికారి కోశాధికారి పి.శ్వేత, రాష్ట్ర సెక్రటరీ కే. శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ సుజిత,జాయింట్ సెక్రెటరీ భాగ్యశ్రీ, కార్యవర్గ సభ్యులు అక్కమ్మ, నగేష్ కే.ఆంజనేయులు,రాము,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అమలు చేయాలని ఏఐఎస్ బి విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం నాడు లేపాక్షి విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో చాలాచోట్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని తెలిపారు ఉడతి ఉడకని అన్నం నీళ్ల రసం రుచి లేని కూరలతో విద్యార్థులు చాలా మంది మధ్యాహ్న భోజన పథకాన్ని తినలేక పోతున్నారని జిల్లా అధ్యక్షుడు వినతి పత్రం ద్వారా డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి నాయకులు పవన్, హరీష్, గణేష్, దిలీప్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి కి పదవీ విరమణ సర్వసాధారణం - వారు చేసిన సేవ లు స్థిరస్థాయి



**హిందూపురం మేజర్ న్యూస్:** - ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని అయితే వారి పదవీకాలంలో చేసిన సేవలు స్థిర స్థాయిగా ఉంటాయని ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గంగాధరప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూరల్ మండలం గొల్లపురం గ్రామంలో సుదీర్ఘ కాలం పాటు వీఆర్వో గా పని చేసిన అశ్వర్తప్ప తాజాగా పదవి విరమణ పొందారు. అదేవిధంగా గొల్లపురం గ్రామానికి వీఆర్వో గా పనిచేసి పదవి విరమణ పొందిన భాస్కర్ కు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కొన్ని సంవత్సరాల పాటు అశ్వర్తప్ప ,భాస్కర్ అనేవారు గొల్లాపురం గ్రామానికి విఆర్ఓ లు గా పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని గంగాధరప్ప తెలిపారు. ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ చిత్ర శిలాఫలకం వద్ద పదవి విరమణ పొందిన వీఆర్వోలకు పూల మాలలు వేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కె ఎల్ ఆదినారాయణ, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై విద్యార్థులకు కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు శిక్షణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమాన్ని అనంతపురము రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని 7,8,9 తరగతి విద్యార్థులకు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల కేంద్రం ఏవో పి.శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్ష లను చేసేందుకు..మట్టిని ఎలా సేకరించాలి...పరీక్ష విధానం, వాటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు ప్రయోగత్మకంగా వివరించారు. భూసార పరీక్షల ఆధారంగానే పొలాలకు మందులు, ఎరువులు వాడటం ద్వారా మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. నేటి విద్యార్థుల భావి తరాల మార్గదర్శకులని. భూసార పరీక్ష ప్రయోజనాలను రైతులకు వివరించి..వ్యవసాయం లాభసాటిగా నడిపించడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. భూసార పరీక్ష కేంద్రం నివేదిత మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్, మొబైల్ అప్లికేషన్, నేల ఆరోగ్యం, వ్యవసాయంలో ప్రాముఖ్యత,సేఫ్ హ్యాండ్లింగ్ ఆఫ్ కెమికల్స్ గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ టీచెర్స్, ఎంపీఈవో నళినాక్షి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని అశోక్ నగర్ బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరై మాట్లాడుతూ అనంతపురం నగరంలో 285 బీజేపీ బూత్ స్థాయి కమిటిలు ఉన్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ స్థానికంగా ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను తెలుసుకుని, పార్టీలకు అతీతంగా పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ స్వదేశీ వస్తువులు ప్రతి ఒక్కరు వాడాలని ఇంటింటా ప్రచారం చేయాలని నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. హౌసింగ్ బోర్డు లో బిజెపి పార్టీ పటిష్టంగా ఉందని భవిష్యత్ లో ప్రతి ఇంటిపై పార్టీ జెండా ఎగరవేసేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వాల్మీకి కుళ్ళాయప్ప , నాగేంద్ర ,మండల ప్రధాన కార్యదర్శిలు సాయి వివేక్, చంద్రశేఖర్, చక్రధర్‌యాదవ్, రవి,దినేష్, రఘు,లోకేష్ యాదవ్, కేశవ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్....

కూడేరు మేజర్ న్యూస్: జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో 8,9,10వ పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి పోటీ పరీక్షలను మండల స్థాయిలో జెవివి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్షల్లో కరుట్లపల్లి జడ్పీ హైస్కూల్, కూడేరు జడ్పీ హై స్కూల్, కూడేరు కేజీబీవీ విద్యార్థులు వ్రాయగా కూడేరు జడ్పీ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందారు.వీరు నవంబర్ 23న జరిగే జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కె మల్లికార్జున**



కనేకల్లు, మేజర్ న్యూస్ : శ్రీ కనకదాసు 538వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన జయంతి వేడుకలు కళ్యాణ్ దుర్గం లో శ్రీ భక్త కనకదాసు కాంస విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక శ్రీ కనకదాసు ఆశ్రమ నందు ఆయన కురుబ కులస్తులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో హిందూపురం బైపాస్ రోడ్డు సర్కిల్ నందు శ్రీ భక్త కనకదాసు తొమ్మిదడుగుల కాన్స విగ్రహం ఏర్పాటు చేయనట్లు తెలిపారు. ఈ కనకదాసు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విచ్చేయునట్లు ఆయన తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీ శనివారం ఉదయం 9 నుండి 10 గంటల లోపు శ్రీ కనకదాసు విగ్రహ ఆవిష్కరణ ఉంటుంది కావున మండలంలోని కురువ సంఘం సభ్యులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు ఆలూరు చిక్కన్న తిప్పేస్వామి, కవిత నరసింహులు, తిమ్మరాజు, నాగరాజు, ఆంజనేయులు, మంజు పాల్గొన్నారు.

## వరల్డ్ కప్ విజేత భారత మహిళల జట్టుకు అభినందనలు

**తెలిపిన రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ చౌదరి**

**మహిళలు అన్ని రంగాలలో తక్కువ కాదని నిరూపించిన అమ్మాయిల క్రికెట్ జట్టు**



కంబదూరు, మేజర్ న్యూస్ : 2025 ఐసీసీ మహిళా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో సౌత్ ఆఫ్రికా జట్టుపై భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించి వరల్డ్ కప్ సాధించడం 140 కోట్లకు పైగా ఉన్న భారతీయులు అందరూ గర్వించదగిన విషయమని, రాబోవు రోజులలో మరింత అన్ని రంగాలలోనూ భారత మహిళా జట్టు స్ఫూర్తితో ముందుకు సాగుతారని ఇంతటి ఘన విజయం సాధించిన మన భారత మహిళా జట్టుకు ప్రత్యేక అభినందనలు తెలిపే సమావేశంలో కేక్ కత్తిరించి మదర్ థెరిసా మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, డాక్టర్ నివేదిత చౌదరి, నిహారిక చౌదరి, డాక్టర్ స్మైలీ హర్షిణి, ప్రవల్లిక, విద్యుల్లత, వినయ, టీచర్స్ శాంతి, భాగ్యలత, పెస్కిలా, సావిత్రి, రోజ్లీ, జోసెఫ్, అర్థర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారుల సన్మానం!

**- యువత క్రీడా రంగంలో తమ సత్తా చాటాలి**

**- హరీష్ బాబు పిలుపు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ధర్మవరం నుండి ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారులను ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం పట్టణం క్రీడా రంగంలో రాష్ట్ర స్థాయికి ప్రతినిధులుగా నిలుస్తున్న క్రీడాకారులు ఉండడం మనందరికీ గర్వకారణం. యువత క్రీడలలో ప్రతిభ కనబరుస్తే, అది పట్టణం, జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రానికి గౌరవం తెస్తుంది. క్రీడలు క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తాయి. అందుకే బీజేపీ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ యువతలో స్పోర్ట్స్ స్ఫూర్తిని పెంపొందించే దిశగా పలు పథకాలను అమలు చేస్తోంది" అన్నారు. మీ అందరి కృషి, పట్టుదల, క్రమశిక్షణ కారణంగానే ఈ స్థాయి వరకు వచ్చారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి ధర్మవరం పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. అలాగే ఆయన తల్లిదండ్రులు, కోచ్‌లు, క్రీడాశాఖ అధికారులు, మరియు శిక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. "యువత క్రీడలతో పాటు సమాజ సేవలో కూడా ముందుండాలి. బీజేపీ ప్రభుత్వం క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రి సరఫరా, మరియు ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహక పథకాలు అందించే దిశగా కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు బి. నవ్య, జి.ఎస్. సాజియా, హిమబిందు, శాంతి, మహమ్మద్ ఆసిఫ్, ఏసు రాజు, నవదీప్, నూరు మొహమ్మద్, 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా శాలువాలతో సన్మానించబడ్డారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ వృద్ధి, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రజలు అడిగిన అత్యవసరమైన పనులను చేయలేనప్పుడు

# సర్పంచ్ పదవి అవసరమా?



**రాజీనామాకు సిద్ధపడ్డ నెలగొండ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ**

**అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేలమీద క్రింద కూర్చొని నిరసన తెలిపిన నెలగొండ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ**

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేలమీద క్రింద కూర్చొని నెలగొండ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో కొద్దిగా బిల్లులు చెల్లించారని, అనంతరం రెండు కొత్త మోటర్లు వేస్తే వాటి వరకు మాత్రమే చెల్లించారని మిగతా దాదాపుగా ఆరు లక్షల రూపాయలు బిల్లులను చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనంతరం దాదాపుగా 10నెలల నుండి తనకు గ్రామంలో అభివృద్ధి పనులకు సహకరించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ పనులకు బిల్లులు చెల్లించకుండా గ్రామంలో ప్రజలు తెలిపిన మేరకు అత్యవసరమైనటువంటి, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయుట, ఫాగింగ్ వదులుట, దోమలు నివారించేందుకు దోమలు ముందు కొట్టించుట, శానిటేషన్ చేయించుట, డ్రైనేజ్ నందు పూడికను తొలగించుట, గ్రామంలో అంటూ వ్యాధులతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ గా మా దృష్టికి తీసుకు వచ్చినా కూడా ఏలాంటి అత్యవసరమైన పనులను కూడా తమను చేయించకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గత నెల్లో గ్రామ పంచాయతీ సమావేశం ఏర్పాటు చేసుకొని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి దాదాపుగా 20 పనులకు ఆమోదం తెలిపి ఆమోదించినా కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి సౌసైమిరా అంటూ పొంతనలేని సమాధానం చెబుతూ గుంతకల్ మండలంలో 25 గ్రామపంచాయతీలు మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో ఆఫీస్ )కు సంబంధించిన పనులను ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు చేయొచ్చు కానీ నెలగొండ గ్రామపంచాయతీలోకి వచ్చేసరికి అక్కడ మాత్రం అధికారులకు ప్రభుత్వ జీవోలు గుర్తుకొస్తాయి, ప్రభుత్వ నిబంధనలు గుర్తుకొస్తాయి, నిబంధనలు పేరుతో గ్రామంలో అత్యవసరమైన పనులకు అడ్డుపడుతూ మమ్ములను గ్రామంలో చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అత్యవసరమైన పనులపై మమ్ములను ఎక్కడకి ఆక్కడ గ్రామ ప్రజలు నిలదీస్తున్నారని వాటిని చేయలేనప్పుడు మాకు ఈ సర్పంచ్ పదవి అవసరమా అంటూ అధికారులను నిలదీశారు.

ఏ కారణం చేత మా బిల్లులు పెట్టకుండా మమ్మల్ని పనులు చేయించకుండా ఇబ్బంది పెడుతున్నారని మీకు ఎవరైనా ఆదేశాలుంటే నాకు తెలియజేస్తే నేరుగా నేను వాళ్ళ దగ్గరికి వెళ్లి ఎందుకు చేయించవద్దన్నారని అడగడం జరుగుతుందని తెలియజేశారు. స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు లేనే ప్రసక్తే లేదని తెలియజేయడంతో ఎంపీడీవో నాగభూషణం, ఎంపీపీ మాధవి, కలుగజేసుకొని వారం రోజులలోపు సమస్యలన్నీ పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ మాట్లాడుతూ మీ మాట పైన నమ్మకం ఉందని ఇలాంటి సమస్య మరోసారి పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఏపీ ఎంఆర్పీయస్ రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ గా అంజన్ ప్రసాద్

**అంజన్ ప్రసాద్ సేవలు గుర్తించిన రాష్ట్ర నాయకులు**



గుత్తి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ తమ జాతీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటు ఉద్యమాలు చేసి ఏపీ ఎంఆర్పీయస్ పార్టీ కి సేవలు అందించిన అంజన్ ప్రసాద్ ను రాష్ట్ర నాయకులు గుర్తించి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా నియమించారు. మంగళవారం ఏపీ ఎంఆర్పీయస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆధ్వర్యంలో గుత్తి కి చెందిన అంజన్ ప్రసాద్ ఏపీ ఎంఆర్పీయస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ ఎంఆర్పీయస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు గా సేవలు అందించిన అంజన్ ప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా ఎన్నుకోవడం పట్ల జిల్లా నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంజన్ ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా బాధ్యత లు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు నాయకుల కు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నాయకుల సహకారంతో తమ జాతీ అభ్యున్నతికి తోడ్పాటు ఉంటు సమస్యలపై పరిష్కారించే విషయంలో నిత్యం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పీయస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపంపేట శోత్రీయం భూములపై అక్రమ జీపీఏలను రద్దు చేయాలి

## -రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రికి సీపీఐ బృందం వినతి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో శోత్రియం భూములను అక్రమ జీపీఏలను రద్దు చేసి, ప్రజల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి అన్నగాని సత్యప్రసాద్‌కు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ బృందం మంగళవారం వినతిపత్రం అందచేసింది. పాపంపేట శోత్రియం భూములు 296 ఎకరాలకు మావేనని..రాచూరి వెంకటకిరణ్‌లు సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో తప్పుడు దృవపత్రాలతో అక్రమ జీపీఏ చేయించారన్నారు. ఏళ్ల తరబడి నివాసముంటున్న ప్రజల స్థలాల్లో బోర్డులు పెట్టి..భయందోళనకు గురిచేశారని..తప్పుడు జీపిఏలకు, పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో సబ్‌రిజిస్ట్రర్‌లు, రెవిన్యూ అధికారులు సహకరించారని, వారిపై కూడా చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ.జాఫర్, జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి, నాయకులు గోవిందు, పాపంపేట భూ పరిరక్షణ సమితి సభ్యులు వేలురు అశోక్, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సేకరణ - సభ్యత్వ నమోదు కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం, వెంకటాద్రి పల్లి, ఎర్రగుడి, బెళుగుప్ప తాండా, నక్కలపల్లి, గుండ్లపల్లి, శ్రీరంగాపురం, బ్రాహ్మణపల్లి, ఎలగల వంక, నర్సాపురం, తదితర పాఠశాలలలో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ సర్వీస్ లో వున్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు, పెండింగ్ డి ఏ బకాయిలు, ఐఆర్ 30% ప్రకటించి, పి ఆర్ సి కమిటీ వేయాలి. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు ఉపయోగించరాదు, బదిలీ పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలి, యాప్ ల భారం తగ్గించాలి. తదితర సమస్యలపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీ మల్లికార్జున, జిల్లా నాయకులు టి గోవిందు, వి రామకృష్ణ, సూరిబాబు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని

## ఏపి రైతు సంఘం మండల కమిటీ డిమాండ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలని కరువు మండలంలో చేర్చాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్ కు రైతు సంఘం నాయకులు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ లో సాగు చేసిన వేరుశనగ ఇతర పంటలు సకాలంలో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు మండలాల ప్రకటనలో కరువు మండలంగా జాబితాలో చేర్చకపోవడం, జిల్లాలో ఉన్న రైతులు, కూలీలకు తీవ్ర నష్టం చేయడమే, ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు జూన్, జూలైలో కురిసే వర్షం పంటలకు కీలకం కానీ జూన్ లో 61మి. మీటర్లు వర్షం కురవాల్సి ఉండగా 21.7 మి.మీటర్లు తక్కువ కురిసింది. జూలైలో 64.3మి. మీటర్లుకు గాను 34.7మి. మీటర్లు పడింది 46శాతం తక్కువగా పడినది. ఖరీఫ్ లో పంటలు సకాలంలో వర్షాలు రాక విత్తనం వేయాలో వద్దు అని రైతులు దిక్కుతో పరిస్థితుల్లో పంటలు సాగు చేశారు. జులై ఆఖరి లో ఆగస్టు లో కురిసిన వర్షాలకు పంటలు సాగు చేసిన పంట దిగుబడులు పూర్తిగా తగ్గినాయి, అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులకు తెచ్చిన అప్పులకు కూడా రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి లో అన్నదాతలు ఉన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తొలగించిన పంటలు కూడా వేరుశనగ, మొక్క జొన్న ఇతర పంటలు తడిసి తీవ్రంగా నష్టపోవడం జరిగింది. పెద్ద ఎత్తున పంటలు నష్టపోయిన ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మండలాన్ని చేర్చకపోవడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే, కావున ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు స్పందించి జిల్లాలో ఉన్న అన్ని మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్ ప్రకటించి, జిల్లాలో ఉన్న రైతు కూలీలను ఆదుకోవాలని, ఎపి రైతుసంఘం మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. స్థానిక నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు తినొద్దు ప్రాణం మీదికి తెచ్చుకోవద్దు - డాక్టర్ తరుణ్ సాయి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పొగాకు తిని ప్రాణం మీదికి తెచ్చుకోవద్దని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ తరుణ్ సాయి, సోమేష్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పొగాకు వినియోగంవల్ల కలిగే నష్టాలపై ఆశావర్కర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ వైద్యాధికారిని తరుణ్ సాయి, వైద్యఅధికారి సోమేశ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రజలు పొగాకు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలపై ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఆశావర్కర్లు ప్రజలకు పొగాకు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ఆశ వర్కర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లలిత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




# బాలికల హక్కులు విద్య భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - సిడిపిఓ నాగమణి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బాలికలు వారి హక్కులు విద్య భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ నాగమణి బాలికలకు సూచించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవ మాసోత్సవ అవగాహన కార్యక్రమాలలో భాగంగా కనేకల్ మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం బాలికల హక్కులు ఆరోగ్యం, విద్య, భద్రత మరియు సమాన అవకాశాలపై సమాజంలో అవగాహన కల్పించడం అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నెల రోజులపాటు గ్రామ సచివాలయాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బాలికల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపు మరియు సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు బాలికలు ప్రతి రంగంలో ముందంజలో ఉండేలా వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అన్నారు. అలాగే బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, ఫోక్స్ చట్టం బాలికా శక్తి - దేశ శక్తి అనే నినాదంతో సమాజం ప్రతి బాలికకు గౌరవం రక్షణ మరియు విద్యను అందించడానికి కట్టుబడి ఉండాలని కోరుతున్నాను అన్నారు. ప్రతి తల్లిదండ్రి బాలికను సమానంగా ప్రేమించి, చదివించి, స్వావలంబన దిశగా తీసుకువెళ్లడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలి. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్లు జి ఈశ్వరమ్మ, గీత మహిళా సంరక్షణ కార్యదర్శిలు కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి వుండాలి


## - మండల విద్యాధికారులు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించిలి ప్రతీ అంశాన్ని పరిశీలనాత్మకంగా, హేతుబద్ధంగా చూడాలని మండల విద్యాధికారులు రాజేశ్వరేదేవి, గోపాల్ నాయక్ లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాల్లో ముఖ్య అతిథితులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాల నుంచి, ప్రకృతి నుంచి నేర్చుకోవాలన్నారు. చెకుముకి సైన్సు సంబరాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సైన్సు లేనిదే ఈ భూమి మీద మానవుని మనుగడ సాధ్యం కాదని సైన్సు ను ప్రతి ఒక్కరూ హక్కు గా భావించాలన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే సైన్సు ను ప్రచారం చేయడంలో జెవివి కృషి అభినందనీయమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ చేతబడి, బాణామతి పేరుతో అమాయకులను చంపేస్తున్నారంటే దానికి కారణం మూఢనమ్మకాలేనన్నారు. దారిద్ర్యం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అనారోగ్యం, కరువు కాటకాలు పోయి దేశ ప్రజల్లో గుణాత్మక మార్పు రావాలంటే ఒక్క సైన్సు అభివృద్ధితోనే సాధ్యం అన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూరాజ్యాంగం లోని 51 - ఏ అధికరణంలో పొందుపరిచిన విధంగా ప్రతి పౌరునిలోనూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. సమస్యకు మూల కారణం తెలుసుకుంటే పరిష్కారం కూడా దొరుకుతుందని ఏ సమస్య వచ్చినా అధైర్యపడకుండా ఆత్మవిశ్వాసం తో ముందుకు పోవాలన్నారు. మన దేశంలో సైన్స్ పరిశోధనలకు కేటాయించే అరకొర నిధుల కారణంగా నూతన ఆవిష్కరణలకు అవకాశం లేకుండా పోతుందన్నారు. విశ్వవిద్యాలయాలలో హేతు విరుద్ధమైన వాస్తు,జ్యోతిష్యం, భూతవైద్యం వంటి శాస్త్రాలను అధికారికంగా బోధిస్తూ వాటిలో మాస్టర్స్ డిగ్రీలను ప్రధానం చేయడం ద్వారా విద్యార్థుల్లో చిన్నతనం నుండే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సింది పోయి, అశాస్త్రీయ భావజాలాన్ని పుంకాలుగా పుంకాలుగా వ్యాప్తి చేస్తున్నారన్నారు. చిగిచెర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ 130 కోట్ల దేశ జనాభాలో ఎంతో మంది శాస్త్రవేత్తలు తయారు కావాల్సి ఉన్నా సి వి రామన్ తరువాత ఒక్కరికి కూడా సైన్స్ రంగంలో నోబుల్ బహుమతి రాకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయాల్సిన ప్రభుత్వాలే మూఢ నమ్మకాలను ప్రచారం చేస్తూ, శాస్త్ర వేత్తలను అవమానపరుస్తూ ప్రజల్ని అయోమయంలోకి నెట్టేయడమే కాకుండా ప్రతిష్టాత్మకంగా జరిగే జాతీయ సైన్స్ కాంగ్రెస్ లాంటి వాటిల్లో కూడా నాన్ సైన్స్ ను చర్చిస్తూ ఇతర దేశాలు కూడా నవ్వుకునే లా ప్రవర్తించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, జెవివి నాయకులు ఖలందర్, ఉపాధ్యాయులు శేఖర్, హరి, రామకృష్ణ, గోవర్ధన్, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** జిఎస్టి 2.0 పై ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు బసాపురం ప్రజలకు అవగాహన కల్పించారు. కుందుర్పి ఋషి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు 5రోజుల పాటు బసాపురం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసింది. అందులో భాగంగా నాలుగవ రోజు మంగళవారం నాడు గ్రామ ప్రజలకు 2.0 జిఎస్టి పై అవగాహన కల్పించారు. విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ఇంటింటి సర్వే చేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ మణికంఠ, అధ్యాపకులు నరేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐ సి డి ఎస్ ధర్మవరం కోఆర్డినేటర్ చర్యలకు వెనుకంజ

## - వత్తాసు పలుకుతున్న ప్రాజెక్టు డైరెక్టర్
## - కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన ఏఐఎస్బి జిల్లా నాయకులు పోతలయ్య



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం ఐసిడిఎస్ లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవడానికి ప్రాజెక్టు డైరెక్టర్ వెనుకంజ ఇస్తున్నారని ఏఐఎస్బి జిల్లా నాయకులు పోతులయ్య పేర్కొన్నారు. మంగళవారం ఏఐఎస్బి జిల్లా నాయకులు పోతులయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్, ధర్మవరం ఐసిడిఎస్ కోఆర్డినేటర్ పై మరో మారు ఫిర్యాదు చేశారు. 10 రోజుల క్రితం ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర రెడ్డి పై అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ ఐ ఎస్ బి గా ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.ఈ ఫిర్యాదులో కోఆర్డినేటర్ నరేంద్ర రెడ్డి సెక్టర్ లో ఉన్నటువంటి అంగనవాడి టీచర్ల ఆయాల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనీ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై ఒత్తిడి తెచ్చి అప్పుల పేరుతో డబ్బులు వసూలు చేయడం తిరిగి అడిగితే వారికిచ్చిన యాప్ లు తొలగించి వారిని మానసికంగా ఇబ్బంది పెట్టడం జరుగుతోందనీ ఫిర్యాదులు పేర్కొనడం జరిగిందన్నారు. అంతే కాకుండా అంగన్వాడి టీచర్లు ను నానా విధాలుగా దుర్భాషలాడి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ఈ యొక్క కంప్లైంటు విచారణ అధికారిగా ఐసిడిఎస్ పిడి అయిన ప్రమీల మేడం కంప్లైంట్ పట్ల కనీస బాధ్యత వహించకుండా ఆ యొక్క కంప్లైంట్ పరిష్కారం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అక్రమాలకు అన్యాయం పాల్పడుతున్న వారికి అండదండ లందిస్తున్నారని ఆయన ఆరోపించారు. కనీసం జిల్లా మెజిస్ట్రేట్ ఎంక్వయిరీ చేయమని ఆదేశాలిస్తే ఆ యొక్క ఆదేశాన్ని గాలికి వదిలేసి లోకల్ గా ఉన్నటువంటి సిడిపిఓ చెప్పానని ఐతే నేను మాత్రం ఎంక్వయిరీ చేసే ప్రశక్తే ఉండదని పేర్కొనడం చూస్తుంటే నరేందర్ రెడ్డి ని ఏ స్థాయిలో వెనకేసుకొస్తుందో చెప్పకనే తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఐసిడిఎస్ పిడి నరేందర్ రెడ్డి పై ఏ స్థాయిలో విశ్వాసం చూపుతున్నారో కళ్లెదుటే కనబడుతోందన్నారు. సమస్య పరిష్కరించాల్సింది పోయి అన్యాయ అక్రమాలు పాల్పడుతున్న వారిని వెనక వేసుకురావడానికి పిడి కృషి చేయడం విచారకరమన్నారు. కాబట్టి తమరైన తక్షణమే అన్యాయక్రమాలకు పాల్పడుతున్న నరేందర్ రెడ్డి పై తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అఖిలభారత విద్యార్థి బ్లాక్ ఏ ఐ ఎస్ బి తరపున కోరుచున్నామన్నారు.



## ప్రభుత్వము ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. పి ఆర్ టి యు డిమాండ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలంలోని పలు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు సంఘ సభ్య నమోదు కార్యక్రమం సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్ .విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జి .తిమ్మారెడ్డి రాష్ట్ర కార్యదర్శి టి .చంద్రశేఖర్ రెడ్డి లు ఉపాధ్యాయులను వారి పాఠశాలలలో కలిసి పలు విద్యారంగ సమస్యలను, ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్య లను గురించి చర్చించారు. ఈ సందర్భముగా వారు పలు ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రస్తుతం ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్న టెట్ పరీక్ష నుండి మినహాయింపు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, వెంటనే పి.ఆర్.సి కమిషన్ నియమించి, ఐ ఆర్ ను ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు .అంతేకాక చాలా కాలంగా పెండింగ్ ఉన్న ఈ ఎల్ ఎస్, పిఎఫ్ తదితర ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు శివారెడ్డి, లక్ష్మీనారాయణ , వెంకటనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ- ఇంటింటా స్వదేశీ

## ఆత్మ నిర్భర్ భారత్, సంకల్ప అభియాన్..



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు స్థానిక మండల కేంద్రం లోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం ఆవరణమునందు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా. భారతీయ జనతా పార్టీ అనంతపురం పార్లమెంట్ ఇంచార్జ్ సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సంస్థాగత సమావేశం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఓలేటి రత్నమయ్యమాట్లాడుతూ మండల స్థాయిలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం, ప్రతి పోలింగ్ బూత్‌లో బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీలు నియమించడం, మీడియా సెల్ కన్వీనర్, కో కన్వీనర్లను నియమించడంఅత్యవసరమని సూచించారు.అనంతరం ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి,ప్రతి ఇంటికి వెళ్లి స్వదేశీ వస్తువుల వినియోగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని పార్టీ నాయకులను ఆదేశించారు,స్వదేశీ వస్తువుల వాడకం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించగలరని సూచించారు. ప్రతి ఇంటికి స్వదేశీ వస్తువుల వినియోగం పై అవగాహన కల్పిస్తూ స్టిక్కర్లు అంటించాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఓలేటి రత్నమయ్య, మండల అధ్యక్షుడు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు, బిజెపి దళిత మోర్చా నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్, బీజేవైఎం నాయకులు యుగంధర్ రెడ్డి, అరవకూరు రాము, నారాయణపురం హనుమంత్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు..



## ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

### రుద్రంపేట పంచాయతీలో ఊపందుకున్న కోటి సంతకాలు

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 04:** అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రంపేట పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున ఊపందుకుంది. మంగళవారం రుద్రంపేట పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ. మహబూబ్ బీ రుద్రంపేట అనంతపురం(అర్బన్) రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్,15,వ. వార్డు నందు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమముకార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ . సాదిక్ వలి, షేక్ షా వలి, చంద్రశేఖర్, షాషావలి, జయమ్మ,, ఆరిఫా, నాగమణి పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యం

## -ఎస్కేయూ రెక్టార్ జి.వెంకట్ నాయుడు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వనరులు సమకూరాలంటే కొత్త కొత్త ఆవిష్కరణలు అవసరమవుతాయని ఇది శాస్త్రీయ ఆలోచనతోనే సాధ్యమవుతుందని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొ!! జి.వెంకట నాయుడు అన్నారు . జన విజ్ఞాన వేదిక రాప్తాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గొల్లపల్లి వద్ద గల మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెక్టార్ జి.వెంకట నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ జనాభా 900 కోట్లకు చేరిందని ఇంతటి జనాభాకు అవసరాలను తీర్చే వనరులు మాత్రం చాలా పరిమితంగా ఉన్నాయని అన్నారు.నేటి మానవుడు ప్రకృతిని తన అవసరాలకు మించి ఉపయోగించుకోవడం వల్ల భూతాపం పెరిగి అతివృష్టి అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు వీటిని సమతౌల్యం చేయడం వల్ల ప్రకృతి ప్రకోపాన్ని కొంతైనా తగ్గించగలమని లేని పక్షంలో మానవుని మనుగడ కష్టతర మవుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటినుండే శాస్త్రీయంగా ఆలోచించడం అలవర్చుకోవాలని,సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు . అనంతరం రెక్టార్ మండల స్థాయి ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత ఎంతో అవసరమని విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న చెకుముకి సంబరాలు కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.ఈరోజు జరిగిన మండల స్థాయి చెకుముకి సంబరాలు జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 272 జట్లుగా 816 మంది విద్యార్థులు పాల్గొన్నారని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. ప్రతి మండలం నుంచి జిల్లా స్థాయికి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఒక జట్టును,ప్రైవేట్ పాఠశాల నుంచి ఒక జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పక్కిరయ్య,పూజిత,విగ్నేష్,దశరథ్ శేఖర్,కవిత,రజిని,నారాయణరెడ్డి, హంపాపురం జడ్పీహెచ్ఎస్,హెచ్ఎం లక్ష్మిరెడ్డి జెవివి రాప్తాడు మండల నాయకులు తిప్పేస్వామి,శాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ క్రీడాకారులకు నష్టం కలిగించొద్దు.. చంద్రశేఖర్ చౌదరి..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** స్వార్థ ప్రయోజనాల కోసం క్రీడా అసోసియేషన్ ల నాయకులు ప్రతిభగల క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని చంద్రశేఖరౌచౌదరి అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.. తన కుమారుడు పవన్ కు 30 ఓవర్లలో 5 ఓవర్లు ఇచ్చి వికెట్లు తీయాలని చెప్పటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అయితే జిల్లాలో అండర్ 14, 16 పరిధిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులు నష్టపోతున్నారన్నారు. క్రికెట్ అకాడమీలో శిక్షకుడిగా ఉన్న వ్యక్తిని జిల్లా క్రికెట్ జాబితా ఎంపికకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. తమకు అనుకూలంగా ఉన్న వారినే ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల ప్రతిభ ఉన్న క్రీడాకారులు నష్టపోతున్నారన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి న్యాయం చేయాలని చంద్రశేఖర్ చౌదరి డిమాండ్ చేశారు.